# హైదరాబాద్ పల్స్

జాతీయ తెలుగు దినపత్రిక

దేశం ముఖ్యం.... దేశ ప్రజల భద్రత ముఖ్యం.... మతం కాదు...

epaper.hyderabadpulsenews.in



విలేకరులు కావలెను

హైదరాబాద్ పల్స్

"ఎంతకైనా తెగిస్తాం... ప్రజల గొంతుకై నిలుస్తాం" అనే నినాదంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించిన హైదరాబాద్ పల్స్ జాతీయ దినపత్రికకు తెలుగు రాష్ట్రాలలోని అన్ని మండల, నియోజకవర్గాల, జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను. * సీనియర్లకు ప్రాధాన్యత కలదు.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్

- Dr. RAHUL KUMAR 9989834020
- K. Naveen Kumar 94406 53413

www.hyderabadpulse.com HyderabadPulse @hyderabad



సీఈఓ : కె నవీన్ కుమార్ | ఎడిటర్: డా. రాహుల్ కుమార్ | సంపుటి: 03 | సంచిక : 174 | పేజీలు : 08 | గురువారం | 02-07-2026 | వెల :4/-

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD, SANGAREDDY, WARANGAL, MANCHIRYAL, VIJAYWADA, GUNTUR, KURNOOL, TIRUPATI, KADAPA, BENGALURU, MUMBAI, CHENNAI, DELHI.




# లీకులు లేకుండా చూడండి..

ఏఐతో అనుసంధానం, ఆ శాఖల్లో లీకులు లేకుండా చూడండి : సీఎం రేవంత్ రెడ్డి

రాష్ట్ర ఆదాయ సమీకరణపై అధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష

ప్రభుత్వానికి ఆదాయం పెంపుపై అధికారులతో సమావేశం

ఆదాయం పెంపు, నిధుల సమీకరణ విషయంలో నిర్లక్ష్యం వీడాల్సిందేనన్న సీఎం రేవంత్

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

రాష్ట్ర ఆదాయ సమీకరణపై అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. బడ్జెట్?కు అనుగుణంగా లక్ష్యాలు సాధించాలంటే ఆదాయం పెరగాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హెచ్?ఎండీఏ, టీజీఐఐసీ ఆదాయ సమీకరణపై దృష్టిసారించాలని అధికారులను ఆదేశించారు. వాణిజ్య పన్నులు, ఎక్సైజ్?శాఖ, మైనింగ్?శాఖల్లో లీకులు లేకుండా చూడాలని సూచించారు. ఆదాయ సమీకరణ కోసం చేజింగ్ సెల్?ను ఏర్పాటు చేయాలని సూచించారు. ఏఐతో లబ్ధిదారుల జాబితాను డీబీటీకి అనుసంధానం చేయాలని సూచించారు.ప్రాజెక్టుల భూసేకరణకు తొలి ప్రాధాన్యత : పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసేలా బడ్జెట్?ను తయారు చేయాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ప్రాజెక్టుల భూసేకరణకు మొదటి ప్రాధాన్యతగా తీసుకోవాలన్నారు. బడ్జెట్ ఊహాజనితంగా కాకుండా వాస్తవికంగా రూపొందించుకోవాలన్నారు. వివిధశాఖలకు అవసరమైన అన్ని రకాల సహకారం అందించేందుకు

2

# చర్చకు సిద్ధం.. తేదీ చెప్పండి

- పాలనపై చర్చకు సిద్ధం.. తేదీ చెప్పండి: రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్ 2
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్‌ను స్వీకరించిన కేటీఆర్
- కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనపై బహిరంగ చర్చకు తాను సిద్ధమని ప్రకటన
- తేదీ, సమయం ఖరారు చేయాలని ముఖ్యమంత్రిని డిమాండ్ చేసిన కేటీఆర్
- ప్రభుత్వ వైఫల్యాలను నిరూపించలేకపోతే రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటానని వెల్లడి



హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విసిరిన సవాల్‌ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్వీకరించారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రస్తుత పాలన, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు తాను సిద్ధమని ఆయన ప్రకటించారు. ఈ చర్చకు సంబంధించిన తేదీ, సమయాన్ని ఖరారు చేయాలని ఆయన ముఖ్యమంత్రిని డిమాండ్

## 'దొంగలకు శిక్ష పడాలంటే ప్రభుత్వం మారాలి'

అయోధ్య విరాళాల చోరీపై కేజ్రీవాల్ ఫైర్ 2

## రాముడి గుడిలోనే దొంగతనమా?

మోదీ, అమిత్ షాలపై జగ్గారెడ్డి ఆగ్రహం

అయోధ్య రామమందిరంలో హుండీ డబ్బుల చోరీపై జగ్గారెడ్డి ఆగ్రహం 2 యూపీలో, కేంద్రంలో బీజేపీ ఉన్నా దొంగతనం జరిగిందని మండిపాటు ప్రజలకు మోదీ క్షమాపణ చెప్పాలని డిమాండ్

## 'సర్' పేరుతో పెద్ద కుట్ర జరుగుతోంది

జగన్ సంచలన ఆరోపణలు

- స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం పేదవాడి ఓటు హక్కును కాలరాస్తున్నారన్న జగన్
- ఓటు లేకపోతే పేదలు సంక్షేమ పథకాలకు ఎలా అర్హులవుతారని ప్రశ్న 2
- ఓటర్ల జాబితాలో అక్రమంగా జోక్యం చేసుకుంటున్నారని మండిపాటు



# ఈసీకి 700 ఫిర్యాదులు

కవిత పార్టీ పేరుపై అభ్యంతరాల వెల్లువ..

- కవిత కొత్త పార్టీ 'తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్)' పేరుపై అభ్యంతరం 2
- కేంద్ర ఎన్నికల సంఘానికి దాదాపు 700 అభ్యంతరాలు
- ఫిర్యాదు చేసిన వారిలో అత్యధికం బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలే
- అభ్యంతరాలను పరిశీలించి తుది నిర్ణయం తీసుకోనున్న ఈసీ



## మూడెకరాల రైతులకు శుభవార్త.. రైతు భరోసా నిధులు జమ


10.68 లక్షల మందికి లబ్ధి

రూ.1,590.02 కోట్లు జమ

డీబీటీ ద్వారా ఖాతాల్లోకి నిధులు

ఇప్పటివరకు రూ.4,072.04 కోట్లు విడుదల 2


54.96 లక్షల మంది రైతులకు లబ్ధి




# బాధితురాలికి... హైకోర్టు నోటీసులు

బండి భగీరథ్ పోక్సో కేసు.. బాధితురాలికి హైకోర్టు నోటీసులు

- బండి భగీరథ్ బెయిల్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ 2
- బాధితురాలి వాదన వినేందుకు ఆమెకు నోటీసులు జారీ
- కేసు విచారణను ఎల్లుండికి వాయిదా వేసిన
- హైకోర్టు ప్రస్తుతం చర్లపల్లి జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న భగీరథ్



## ఎవరి లెక్కలు నిజం?

- రేవంత్, భట్టి విక్రమార్క ఒకే వేదికపై వేర్వేరు లెక్కలు చెప్పారు.. ఎవరి లెక్కలు నిజం?: హరీశ్ రావు 2
- శిల్పకళావేదిక సాక్షిగా రేవంత్, భట్టి విక్రమార్క అబద్ధాలు చెప్పారన్న హరీశ్
- రైతుల కోసం రూ.1.56 లక్షలు ఖర్చు చేశామని భట్టి చెప్పారని వెల్లడి రూ.1.75 లక్షలు ఖర్చు చేశామని రేవంత్ చెప్పారని ఎద్దేవా



## రాష్ట్ర అజెండా మారుస్తా: కవిత

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

రాష్ట్ర అజెండా మారాల్సిన అవసరం ఉందని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయకుండానే మళ్లీ అధికారంలోకి వస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలలు కంటున్నారని ఆమె విమర్శించారు. ఫీజు

2



# 'బాత్రూమ్‌లో నగదు దాచేవాళ్లం'..

రామ మందిర విరాళాల కేసులో నిందితుడి వాంగ్మూలం!

- సీసీటీవీ కెమెరాల స్థానాలు ముందే తెలుసని వెల్లడి 2
- చోరీ సొమ్ముతో భూములు, ఇల్లు కొనుగోలు చేసినట్లు అంగీకారం
- నిందితుల ఆస్తులు, లావాదేవీలపై దర్యాప్తు
- రూ.58 లక్షలు ఎఫ్ఐఆర్‌కు ముందే స్వాధీనం చేసుకున్న సమాచారం



హైదరాబాద్ పల్స్,డెస్క్

అయోధ్య రామ మందిరంలో విరాళాల చోరీ కేసు దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. అరెస్టైన ఎనిమిది మంది నిందితుల్లో ఒకరైన అవినాశ్ శుక్లాను పోలీసులు విచారించారు. చోరీ చేసిన నగదును ముందుగా మరుగుదొడ్లలో దాచేవాళ్లమని, తర్వాత అవకాశం చూసుకుని బయటకు తరలించేవాళ్లమని చెప్పినట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి.విరాళాల లెక్కింపు ప్రక్రియలో ఆలయ ట్రస్టీ అనిల్ మిశ్రా కీలక పాత్ర పోషించేవారని కూడా అవినాశ్ చెప్పినట్లు

# చర్చకు సిద్ధం.. తేదీ చెప్పండి

మొదటి పేజీ తరువాయి

చేశారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇటీవల రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమంలో ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలపై కేటీఆర్ ఘాటుగా స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు ఇచ్చిన గడువులో సగం కాలం పూర్తయినా, చెప్పుకోవడానికి ఒక్క విజయం కూడా లేదని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో వరి సాగు 2014-15 నాటికి ఉన్న 26 లక్షల హెక్టార్ల నుంచి, పాలన ముగిసే సమయానికి 59 లక్షల హెక్టార్లకు పెరిగిందని గుర్తు చేశారు. కాళేశ్వరం వంటి ప్రాజెక్టులు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాయని ఆయన ఈ సందర్భంగా వివరించారు. ప్రస్తుత ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి గత ప్రభుత్వంపై నిందలు వేస్తోందని కేటీఆర్ ఆరోపించారు. తాము అధికారం నుంచి దిగిపోయే నాటికి రాష్ట్ర అప్పు రూ. 3.5 లక్షల కోట్లు మాత్రమేనని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంత దారుణంగా ఉంటే ముఖ్యమంత్రి 72 సార్లు ఢిల్లీ పర్యటనలు ఎందుకు చేశారని ఆయన ప్రశ్నించారు. అసెంబ్లీ, ప్రెస్ క్లబ్ లేదా జూబ్లీహిల్స్ ప్యాలెస్.. వేదిక ఏదైనా చర్చకు తాను వస్తానని కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ చర్చకు రేవంత్ రెడ్డి లేదా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వచ్చినా తనకు అభ్యంతరం లేదన్నారు. "ప్రభుత్వ వైఫల్యాలను ఆధారాలతో సహా నిరూపించడంలో నేను విఫలమైతే, రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటాను" అని కేటీఆర్ సంచలన ప్రకటన చేశారు.

## మూడెకరాల రైతులకు శుభవార్త..
# రైతు భరోసా నిధులు జమ

మొదటి పేజీ తరువాయి

తెలంగాణలో వానాకాలం సీజన్‌కు సంబంధించిన రైతు భరోసా పెట్టుబడి సాయం పంపిణీ రెండో రోజూ కొనసాగింది. ప్రభుత్వం ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం మూడెకరాల వరకు భూమి ఉన్న రైతులందరి బ్యాంకు ఖాతాల్లోకి బుధవారం నిధులను డీబీటీ విధానంలో నేరుగా జమ చేసింది. ఈ విడతలో రాష్ట్రవ్యాప్తంగా 10.68 లక్షల మంది రైతులకు రూ. 1,590.02 కోట్ల పెట్టుబడి సాయం అందనున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. ఇప్పటి వరకు రైతు భరోసా కింద 54.96 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి మొత్తం రూ. 4,072.04 కోట్ల నిధులను విజయవంతంగా బదిలీ చేసినట్లు తెలిపింది. వానాకాలం సాగు ప్రారంభమైన వేళ ఎరువులు, విత్తనాల కొనుగోలుకు ఈ సాయం ఉపయోగపడుతుండటంతో రైతులు సాగు పనులను వేగవంతం చేస్తున్నారు.

## బాధితురాలికి...
# హైకోర్టు నోటీసులు

మొదటి పేజీ తరువాయి

పోక్సో కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్న బండి భగీరథ్ దాఖలు చేసిన రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. తనపై నమోదు చేసిన కేసు పూర్తిగా రాజకీయ ప్రేరేపితమని, ఎలాంటి తప్పూ చేయలేదని, పోలీసుల విచారణకు పూర్తిగా సహకరిస్తున్నానని భగీరథ్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఈ నేపథ్యంలో బెయిల్ మంజూరు చేయాలని న్యాయస్థానాన్ని కోరారు. అయితే బెయిల్ పిటిషన్‌పై నిర్ణయం తీసుకునే ముందు బాధితురాలి వాదన కూడా వినాల్సి ఉందని హైకోర్టు పేర్కొంది. ఈ మేరకు కౌంటర్ దాఖలు చేయాలని బాధితురాలికి నోటీసులు జారీ చేసింది. అనంతరం కేసు తదుపరి విచారణను ఎల్లుండికి వాయిదా వేసింది. మైనర్ బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు ఆరోపణలు రావడంతో బండి భగీరథ్‌పై మే 8న పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో పోక్సో కేసు నమోదైన విషయం తెలిసిందే. అనంతరం పరారైన అతణ్ని మే 16న పోలీసులు అరెస్టు చేసి చర్లపల్లి జైలుకు తరలించారు. ఇంజినీరింగ్ పరీక్షలు రాసేందుకు వీలుగా ఈ నెల 20 నుంచి 24 వరకు మధ్యంతర బెయిల్ మంజూరైంది. గడువు ముగియడంతో గత వారం మళ్లీ చర్లపల్లి జైలుకు తరలించారు. ప్రస్తుతం రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌పై హైకోర్టు ఎల్లుండి ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే అంశంపై ఆసక్తి నెలకొంది.

# లీకులు లేకుండా చూడండి

మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వం సిద్ధంగా ఉందని వెల్లడించారు. ఆదాయం పెంపు, నిధుల సమీకరణ విషయంలో నిర్లక్ష్యం వీడాల్సిందేనని ఆదేశించారు. ఈ సమీక్షలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్? జాజు పాల్గొన్నారు.



## 'సర్' పేరుతో పెద్ద
# కుట్ర జరుగుతోంది

మొదటి పేజీ తరువాయి

"ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (సర్) పేరుతో రాష్ట్రంలో పెద్ద కుట్ర జరుగుతోంది. స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం పేదవాడి ఓటు హక్కునే కాలరాస్తున్నారు" అంటూ వైసీపీ అధినేత జగన్ కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తాడేపల్లిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఓటర్ల ఎన్యుమరేషన్ ప్రక్రియలో భారీ అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఓటర్లకు కనీసం ఫారాలు ఇవ్వకుండానే, ఇచ్చినట్లు రికార్డుల్లో నమోదు చేస్తూ వేలాది మంది పేర్లను జాబితా నుండి తొలగించేందుకు ప్లాన్ చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. "చంద్రబాబుకు అసలు మానవత్వం ఉందా? ఓటు లేకపోతే పేదలు సంక్షేమ పథకాలకు ఎలా అర్హులవుతారు?" అని ప్రశ్నించారు. టీడీపీ శ్రేణులు ఒక ప్రత్యేక యాప్‌ను ఉపయోగించి ఓటర్ల జాబితాలో అక్రమంగా జోక్యం చేసుకుంటున్నాయని జగన్ ధ్వజమెత్తారు. తమకు అనుకూలమైన వారి ఓట్లను చేర్చుతూ, వ్యతిరేకంగా ఉన్న పేదల ఓట్లను తొలగిస్తున్నారని విమర్శించారు. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థను, ఎన్నికల విశ్వసనీయతను పూర్తిగా దెబ్బతీసే చర్యని పేర్కొన్నారు. మంత్రి నారాయణ, ఒక మున్సిపల్ కమిషనర్ మధ్య జరిగినట్లు చెబుతున్న ఓ ఫోన్ సంభాషణ ఆడియోను జగన్ ఈ సందర్భంగా మీడియాకు వినిపించారు. ఓటర్ల నమోదు ప్రక్రియలో అధికార యంత్రాంగంపై అధికార పార్టీ రాజకీయ ఒత్తిళ్లు ఏ స్థాయిలో ఉన్నాయో ఈ లీక్ అయిన ఆడియోనే నిదర్శనమని అన్నారు.

# ఈసీకి 700 ఫిర్యాదులు

మొదటి పేజీ తరువాయి

కల్వకుంట్ల కవిత స్థాపించిన నూతన రాజకీయ పార్టీ పేరుపై సందిగ్ధత కొనసాగుతోంది. ఆమె ప్రతిపాదించిన 'తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్)' పేరుపై కేంద్ర ఎన్నికల సంఘానికి (ఈసీఐ) దాదాపు 600 నుంచి 700 వరకు అభ్యంతరాలు అందాయి. ఈ పరిణామం తెలంగాణ రాజకీయాల్లో మరోసారి చర్చనీయాంశంగా మారింది. ఈ అభ్యంతరాలను ప్రధానంగా భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) నాయకులు, కార్యకర్తలు, మద్దతుదారులు వ్యక్తం చేశారు. గతంలో 'తెలంగాణ రాష్ట్ర సమితి'గా ఉన్న తమ పార్టీ పేరును ఇది పోలి ఉండటం వల్ల ప్రజల్లో గందరగోళం తలెత్తే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పలు అభ్యంతరాలపై కవిత పార్టీ ప్రతినిధులు ఈసీకి వివరణ ఇచ్చారని, మిగిలిన వాటికి కూడా సమాధానం ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని సమాచారం. తెలంగాణ ఉద్యమంలో 'టీఆర్ఎస్' కీలక పాత్ర పోషించిన విషయం తెలిసిందే. 2026 ఏప్రిల్ నెలాఖరులో కవిత తన నూతన పార్టీని ప్రకటించిన సమయంలో, ఈ పేరుపై రాజకీయ వర్గాల్లో తీవ్ర ఆసక్తి నెలకొంది. అనంతరం, ఈసీఐ అభ్యంతరాల స్వీకరణకు 30 రోజుల గడువు ఇచ్చింది. జూన్ నెలలో బీఆర్ఎస్ పార్టీ అధికారికంగా అభ్యంతరం వ్యక్తం చేయడంతో పాటు, సోలాపూర్‌కు చెందిన మరో సంస్థ కూడా ఇదే తరహా పేరు కోసం దరఖాస్తు చేసుకోవడంతో ఈ ప్రక్రియ మరింత సంక్లిష్టంగా మారింది. ప్రస్తుతం కేంద్ర ఎన్నికల సంఘం అందిన అన్ని అభ్యంతరాలను, వాటికి లభించిన వివరణలను క్షుణ్ణంగా పరిశీలిస్తోంది. రాజకీయ పార్టీల పేర్లు, గుర్తుల నిబంధనలకు అనుగుణంగా, ఓటర్లలో ఎలాంటి అయోమయం లేకుండా చూసేందుకు సమీక్ష నిర్వహించిన తర్వాతే ఈసీ తన తుది నిర్ణయాన్ని ప్రకటించనుంది.

# ఎవరి లెక్కలు నిజం?

మొదటి పేజీ తరువాయి

శిల్పకళావేదిక సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పచ్చి అబద్ధాలు చెప్పారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు విమర్శలు గుప్పించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీల వైఫల్యాల నుండి ప్రజల దృష్టి మళ్లించడానికే రేవంత్ రెడ్డి రైతుల పేరుతో కొత్త డ్రామాలకు తెరతీశారని మండిపడ్డారు. రైతు భరోసా పేరుతో కేవలం పబ్లిసిటీ స్టంట్లు చేయడం తప్ప, క్షేత్రస్థాయిలో అన్నదాతల అసలు సమస్యలను ఈ ప్రభుత్వం పూర్తిగా గాలికొదిలేసిందని ధ్వజమెత్తారు. ఒకే సభలో పక్కపక్కనే కూర్చున్న రేవంత్, భట్టి విక్రమార్క వేర్వేరు లెక్కలు చెప్పారని హరీశ్ ఎద్దేవా చేశారు. రైతుల కోసం రూ. 1.56 లక్షల కోట్లు ఖర్చు చేశామని భట్టి విక్రమార్క చెబితే... రేవంత్ రెడ్డి ఏకంగా రూ. 1.75 లక్షల కోట్లు ఖర్చు చేశామని చెప్పారని... అసలు వీరిద్దరిలో ఎవరి లెక్కలు నిజమో చెప్పాలని నిలదీశారు. 2027 మార్చి వరకు వ్యవసాయ రంగానికి చేసిన మొత్తం బడ్జెట్ కేటాయింపులే సుమారు రూ. 82 వేల కోట్లు అయితే, 2026 జూన్ నాటికే లక్షన్నర కోట్లకు పైగా ఎలా ఖర్చు చేశారో సమాధానం చెప్పాలన్నారు. ఎన్నికల సమయంలో షరతులు లేని రూ. 2 లక్షల రుణమాఫీ అని ఓట్లు దండుకుని, తీరా అధికారంలోకి వచ్చాక కేవలం స్వల్పకాలిక రుణాలకే అది వర్తిస్తుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పడం రైతులను నిలువునా ముంచడమేనన్నారు. ఇకనైనా ఫేక్ ప్రచారాలు ఆపి, రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, లేనిపక్షంలో అన్నదాతలే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి చేసిన రైతు మోసాలపై అసెంబ్లీతో పాటు ఏ వేదికపైనైనా చర్చకు తాము సిద్ధమంటూ సవాల్ విసిరారు

# 'బాత్రూమ్‌లో నగదు దాచేవాళ్లం'..

మొదటి పేజీ తరువాయి

తెలుస్తోంది. అయితే ఈ ఆరోపణలపై అధికారిక నిర్ధారణ ఇంకా వెలువడలేదు. దర్యాప్తు ప్రకారం.. విరాళాల లెక్కింపు గది తాళాల్లో ఒకటి రామశంకర్ అలియాస్ టిన్నూ యాదవ్ వద్ద ఉండేది. మరో తాళం బ్యాంకు సిబ్బంది వద్ద ఉండేదని నిందితుడు తెలిపాడు. పలువురు కలిసి పక్కా ప్రణాళికతో చోరీకి పాల్పడేవారని, ఒకరు నగదు తీస్తుండగా మిగిలినవారు అతడికి అడ్డుగా నిలిచేవారని వెల్లడించాడు. ఆలయ ప్రాంగణంలో ఎక్కడెక్కడ సీసీ కెమెరాలు ఉన్నాయో తమకు ముందే తెలుసని, వాటికి కనిపించకుండా కదిలేవాళ్లమని కూడా నిందితుడు చెప్పినట్లు సమాచారం. సీసీటీవీ పర్యవేక్షణ ఉన్నప్పటికీ తమ కదలికలను ఎవరూ నిశితంగా గమనించలేదని పేర్కొన్నట్లు తెలుస్తోంది. చోరీ చేసిన సొమ్ముతో భూములు, ఇల్లు కొనుగోలు చేసినట్లు కూడా నిందితుడు అంగీకరించినట్లు పోలీసులు చెబుతున్నారు. దీంతో నిందితుల ఆస్తులు, బ్యాంకు లావాదేవీలపై దర్యాప్తు అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఈ కేసులో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం జూన్ 13న ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ను ఏర్పాటు చేసింది. అయితే అంతకుముందే జూన్ 5న అవినాశ్ శుక్లా ఇంటి నుంచి రూ. 58 లక్షలు స్వాధీనం చేసుకున్నట్లు బయటపడింది. మిగిలిన మొత్తాన్ని జూన్ 5 నుంచి 8 మధ్య బ్యాంకు ఖాతాల ద్వారా తిరిగి చెల్లించినట్లు సమాచారం. దీంతో ఎఫ్ఐఆర్ నమోదు కాకముందే నిధుల రికవరీ ప్రక్రియ ప్రారంభమైనట్లు దర్యాప్తులో తేలింది.

## రాముడి గుడిలోనే
# దొంగతనమా?

మొదటి పేజీ తరువాయి

అయోధ్య శ్రీరామ మందిరంలో భక్తులు సమర్పించిన హుండీ డబ్బుల చోరీ ఘటనపై కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. యూపీలోనూ, కేంద్రంలోనూ బీజేపీ ప్రభుత్వమే ఉన్నా, రామాలయ ట్రస్ట్ వారి పరిధిలోనే నడుస్తున్నా... ఈ దొంగతనం జరిగిందని ఆయన అన్నారు. ఈ చోరీపై ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా స్పందించకపోవడం దారుణమన్నారు. ఇన్నేళ్లుగా రాముడి పేరును కేవలం రాజకీయాల కోసం, ఓటు బ్యాంక్ కోసమే బీజేపీ వాడుకుందని ఆయన విమర్శించారు. ఈ ఘటనపై విచారణకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎంపీల బృందాన్ని పంపనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ అన్ని మతాలను గౌరవిస్తుందని, ఈ వైఫల్యానికి గాను ప్రధాని మోదీ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇదే సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేస్తున్న విమర్శలపై జగ్గారెడ్డి స్పందిస్తూ... కేటీఆర్ ప్రస్తుతం ఖాళీగా ఉండి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మాత్రం గత ప్రభుత్వం చేసిన అప్పులు తీరుస్తూ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత విద్యుత్ వంటి హామీలను అమలు చేస్తూ పాలనలో బిజీగా ఉన్నారని చెప్పారు. కేటీఆర్ ఎన్ని విమర్శలు చేసినా రేవంత్ రెడ్డే సీఎంగా కొనసాగుతారని జగ్గారెడ్డి స్పష్టం చేశారు.

## రాష్ట్ర అజెండా
# మారుస్తా: కవిత

మొదటి పేజీ తరువాయి



రీయింబర్స్‌మెంట్‌కు నిధులు లేవని చెబుతూ, మరోవైపు మూసీ ప్రాజెక్టుకు లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేస్తామని చెప్పడం ఏమిటని ప్రశ్నించారు. తెలంగాణ ఏర్పడి 12 సంవత్సరాలు గడిచినా పేద ప్రజల జీవితాల్లో ఆశించిన మార్పు రాలేదని కవిత అన్నారు. వారి జీవన ప్రమాణాలను మెరుగుపర్చాలనే సంకల్పంతోనే తెలంగాణ రక్షణ సేనను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే పేదలపై ఆర్థిక భారం లేకుండా ఉచిత విద్య, ఉచిత వైద్యాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర అజెండా మారుస్తానన్నారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు కష్టపడి పనిచేయాలని హార్డ్ వర్క్‌నే నమ్ముకోవాలని కవిత సూచించారు.

# 'దొంగలకు శిక్ష పడాలంటే ప్రభుత్వం మారాలి'

మొదటి పేజీ తరువాయి

జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ కేంద్రం, ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాలపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. రామమందిర విరాళాలను దొంగిలించిన వారికి శిక్ష పడాలంటే ప్రభుత్వాన్ని మార్చాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. ప్రభుత్వంలో మార్పు తీసుకురావాల్సిన అవసరం ప్రతి రామభక్తుడిపై ఉందని తెలిపారు. బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో కేజ్రీవాల్ ఈ మేరకు వ్యాఖ్యానించారు. మరోవైపు, కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై కూడా కేజ్రీవాల్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. రామమందిర ప్రాణ ప్రతిష్ఠ జరిగి రెండున్నరేళ్లు గడిచినా అమిత్ షా ఒక్కసారి కూడా అయోధ్య రామాలయాన్ని సందర్శించలేదని ఆరోపించారు. "నేను ఇంటర్నెట్‌లో చూశాను. చాట్‌జీపీటీని కూడా అడిగాను. జర్నలిస్టులతో మాట్లాడాను. అందులో తెలిసిన విషయం ఏమిటంటే, అమిత్ షా తన ప్రసంగాల్లో, ఇంటర్వ్యూల్లో 42 సార్లకు పైగా రామమందిరం గురించి ప్రస్తావించారు. దాని పేరుతో ఓట్లు అడిగారు. ఆయనకు రాముడి పేరుతో ఓట్లు అడిగడానికి సమయం ఉంటుంది, కానీ ఆలయానికి వెళ్లేందుకు మాత్రం సమయం దొరకలేదా? రాముడి ఆశీర్వాదం అవసరం లేదా రాముడిని దేవుడిగా భావించడం లేదా" అంటూ కేజ్రీవాల్ ప్రశ్నించారు. అలాగే, అమిత్ షా తప్పకుండా అయోధ్య రామమందిరాన్ని సందర్శించాలని కేజ్రీవాల్ కోరారు



# అందరికీ వేదమే లక్ష్యం..!

**పీఠాధిపతి అవధూతగిరి మహారాజ్**

**నూతన విద్యార్థులకు లింగదీక్షలు**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 01, జహీరాబాద్ :** భారతీయ సంస్కృతి, సనాతన ధర్మం, సంప్రదాయాల పరిరక్షణే తమ ఆశ్రమం ప్రధాన లక్ష్యమని, ఆ దిశగా వేద విద్యను ప్రతి ఒక్కరికీ చేరవేయడమే తమ సంకల్పమని సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం బర్దిపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ 1008 వైరాగ్య శిఖామణి అవధూతగిరి మహారాజ్ పేర్కొన్నారు. బుధవారం దత్తగిరి మహారాజ్ వేద పాఠశాలలో నూతనంగా ప్రవేశం పొందిన 33 మంది విద్యార్థులకు లింగదీక్షలు నిర్వహించి వేద విద్యను ప్రారంభించారు. సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించడంతో పాటు యువతలో భారతీయ విలువలు, ధార్మిక చింతనను పెంపొందించేందుకు దత్తగిరి మహారాజ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వివిధ సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆశ్రమ ఉత్తర పీఠాధిపతి, మహామండలేశ్వరులు సిద్ధేశ్వరానంద గిరి మహారాజ్ ఆధ్వర్యంలో వేద పాఠశాల విజయవంతంగా కొనసాగడం అభినందనీయమన్నారు. వేదాంత జ్ఞానంలో పీహెచ్‌డీ పూర్తి చేసి, అన్ని వర్గాల విద్యార్థులకు వేద విద్యను అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న సిద్ధేశ్వరానంద గిరి మహారాజ్ సేవలు ప్రశంసనీయమని కొనియాడారు.



అంతకుముందు ఆశ్రమ ఆవరణలో లక్ష జపయజ్ఞం నిర్వహించి కార్యక్రమాలను ప్రారంభించారు. తెలంగాణతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు, వారి తల్లిదండ్రుల రాకతో ఆశ్రమం సందడిగా మారింది. నూతన విద్యార్థుల ప్రవేశ కార్యక్రమంలో రాజయోగ పీఠాధిపతి రాచయ్య స్వామి, నందిని గిరి మాత, ఆనంద గిరి, సిబ్బంది శివశక్తి, అనిత, శ్రీపాద్ స్వామి, చింటూ స్వామి తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# విధుల్లో రాణించాలంటే వృత్తి నైపుణ్యం అవసరం : జిల్లా ఎస్పీ

**పోలీసుల ప్రతిభను వెలికితీసేందుకే పోలీస్ డ్యూటీ మీట్**

**ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి జోనల్ పోలీస్ డ్యూటీ మీట్‌లో పాల్గొనే అవకాశం**

**జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 01, సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి మూడో పోలీస్ డ్యూటీ మీట్‌ను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్. ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లా స్థాయిలో పోలీసు అధికారులు, సిబ్బందిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, వారి వృత్తి నైపుణ్యాలను మరింత మెరుగుపరిచేందుకు పోలీస్ డ్యూటీ మీట్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విధుల్లో రాణించాలంటే వృత్తి నైపుణ్యంతో పాటు నేర దర్యాప్తులో శాస్త్రీయ ఆధారాల సేకరణ, సాక్ష్యాధారాల పరిరక్షణ, నాణ్యమైన దర్యాప్తు ఎంతో కీలకమని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర గౌరవ డీజీపీ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఈ జిల్లా స్థాయి పోలీస్ డ్యూటీ మీట్‌లో అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చూపాలని ఎస్పీ సూచించారు. అనంతరం అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, ఐపీఎస్. మాట్లాడుతూ, పోలీసుల విధులకు సంబంధించిన పలు విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో కంప్యూటర్, ఫోరెన్సిక్ సైన్స్, ఫింగర్‌ప్రింట్స్, సాక్ష్యాధారాల హ్యాండ్లింగ్, ప్యాకింగ్ మరియు లిఫ్టింగ్, బాంబ్ డిస్పోజల్, పోలీస్ జాగిలాల ట్రాకింగ్, ఎక్స్‌ప్లోసివ్ హ్యాండ్లింగ్, ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ తదితర విభాగాల్లో పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన





వారికి రివార్డులు అందజేయడంతో పాటు, జోనల్ స్థాయిలో నిర్వహించే పోలీస్ డ్యూటీ మీట్‌లో పాల్గొనేందుకు ఎంపిక చేయనున్నట్లు అదనపు ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ నరేందర్, డీసీఆర్‌బీ డీఎస్పీ సురేందర్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్ రమేష్, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ సదా నాగరాజు, ఆర్‌ఐలు సురేష్, డానియెల్‌తో పాటు జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పటాన్‌చెరులో ఎస్.ఐ.ఆర్ పై బి.ఎల్.ఎ లకు అవగాహన సదస్సు

**ఓటర్ల జాబితా సవరణలో అప్రమత్తంగా వ్యవహరించాలి: మంత్రి వివేక్**

**అర్హులైన ఒక్క ఓటరు పేరు కూడా తొలగకూడదు: కాట శ్రీనివాస్ గౌడ్**

**పటాన్ చెరు, హైదరాబాద్ పల్స్ న్యూస్, జులై 01 :** పటాన్‌చెరు ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్.ఐ.ఆర్) ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు బూత్ లెవెల్ ఏజెంట్లు (బి.ఎల్.ఎ) లు క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా పనిచేయాలని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాలు, గనులు అండ్ భూగర్భ శాస్త్ర శాఖల మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. రామచంద్రాపురంలోని బాలాజీ గార్డెన్స్‌లో పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్.ఐ.ఆర్ పై అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బి.ఎల్.ఎలకు ఫారం-6, ఫారం-7, ఫారం-8 దరఖాస్తుల



వినియోగం, 2002 ఓటర్ల డేటా మ్యాపింగ్, ఓటర్ల జాబితా సవరణలో అనుసరించాల్సిన ఎన్నికల సంఘం మార్గదర్శకాలపై మంత్రి వివరించారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో నమోదు అయ్యేలా, ఎలాంటి లోపాలు తలెత్తకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, ఎస్.ఐ.ఆర్ ప్రక్రియలో బి.ఎల్.ఎ ల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. అర్హులైన ఒక్క ఓటరు పేరు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా, ప్రతి అర్హుడి వివరాలు నమోదు అయ్యేలా క్షేత్రస్థాయిలో పార్టీ



శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ సదస్సులో పార్లమెంట్ కోఆర్డినేటర్ వెన్నెల, డీసీసీ అధ్యక్షురాలు, టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ నీలం మధు, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ గాలి అనిల్ కుమార్, సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా, ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, పటాన్‌చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శివానందం, మాజీ కార్పొరేటర్ పుష్ప నాగేష్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు, బి.ఎల్.ఎలు పాల్గొన్నారు.

# తెలంగాణ - కర్ణాటక సరిహద్దులో తీవ్ర ఉద్రిక్తత

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 01, జహీరాబాద్ :** తెలంగాణ - కర్ణాటక సరిహద్దు గ్రామం మల్గి సమీపంలో బుధవారం తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. రెండు రాష్ట్రాల సరిహద్దులో ఉన్న మల్గి గ్రామ పరిసర ప్రాంతంలో కర్ణాటక అధికారులు అడ్డగోలుగా డంపింగ్ యార్డును ఏర్పాటు చేయడమే కాకుండా.. అక్కడ వ్యర్థాలను పారబోయడం ఈ వివాదానికి దారితీసింది. కర్ణాటకలోని బీదర్ మున్సిపాలిటీ పరిధికి చెందిన టన్నుల కొద్దీ చెత్తను, మురికిని తీసుకొచ్చి తమ గ్రామ సమీపంలో బార్డర్ వద్ద కుమ్మరిస్తుండటంతో మల్గి గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాలుష్యం పెరిగిపోయి రోగాల బారిన పడతామని ఆందోళన వ్యక్తం చేస్తూ స్థానిక ప్రజలు, యువకులు పెద్ద ఎత్తున తరలివచ్చి కర్ణాటక మున్సిపల్ వాహనాలను, అధికారులను అడ్డుకున్నారు. తమ సరిహద్దుల్లో చెత్త వేయడానికి వీల్లేదంటూ అక్కడ భారీ ఆందోళనకు దిగారు. గ్రామస్తులు తమను అడ్డుకోవడంతో తీవ్ర ఆగ్రహానికి గురైన బీదర్ మున్సిపాలిటీ అధికారులు మరియు సిబ్బంది అత్యంత బాధ్యతారాహిత్యంగా వ్యవహరించారు.




నిరసన తెలుపుతున్న ప్రజలపై కక్షపూరితంగా, తాము తెచ్చిన చెత్త మొత్తాన్ని మల్గి గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిపైనే మున్సిపల్ వాహనాల నుంచి పారబోయించారు. రోడ్డుకు అడ్డంగా చెత్త కుప్పలను వేయడంతో స్థానికంగా తీవ్ర ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది. రెండు వైపుల అధికారులు, ప్రజల మధ్య తీవ్ర వాగ్వాదం జరగడంతో పరిస్థితి చేయి దాటిపోయింది. ఈ చెత్త కుప్పల కారణంగా బీదర్ - మల్గి ప్రధాన రహదారి పూర్తిగా బ్లాక్ అయిపోయింది. దీనివల్ల తెలంగాణ - కర్ణాటక రాష్ట్రాల మధ్య నడిచే ఆర్టీసీ బస్సులు, లారీలు, ఇతర రవాణా వాహనాల రాకపోకలు గంటల తరబడి నిలిచిపోయి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ సరిహద్దు ఘర్షణపై సమాచారం అందుకున్న వెంటనే ఇరు రాష్ట్రాల సరిహద్దు పోలీస్ బలగాలు, రెవెన్యూ అధికారులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. అంతరాష్ట్ర రహదారిపై కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోవడంతో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. రోడ్డుపై వేసిన చెత్తను వెంటనే తొలగించాలని, సరిహద్దు గ్రామ ప్రజల ఆరోగ్యంతో ఆడుకునేలా డంపింగ్ యార్డును ఇక్కడ ఏర్పాటు చేయడం సరికాదని తెలంగాణ వైపు అధికారులు, స్థానికులు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. రెండు రాష్ట్రాల ఉన్నతాధికారుల స్థాయిలో ఈ సమస్యను చర్చించి శాశ్వత పరిష్కారం చూపే వరకు తాము ఆందోళన విరమించేది లేదని మల్గి గ్రామస్థులు తెగేసి చెబుతుండటంతో సరిహద్దు వద్ద ఇంకా ఉత్కంఠ భరిత వాతావరణం కొనసాగుతోంది.

# అల్వాల్ పీహెచ్‌సీ వద్ద ఆందోళన

**డీఎంహెచ్‌వో ఉమాగౌరిని సస్పెండ్ చేయాలని డిమాండ్**



**అల్వాల్, జూలై 01, హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :** అల్వాల్ సర్కిల్ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్లు ఆలస్యంగా వస్తున్నారన్న ఫిర్యాదులతో డీఎంహెచ్‌వో ఉమాగౌరి సోమవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకుడు సురేందర్ రెడ్డి సిబ్బంది కొరత, డాక్టర్లు సమయానికి రాకపోవడం పై డీఎంహెచ్‌వో దృష్టికి తీసుకెళ్లారు. అయితే హాస్పిటల్ గురించి మాకు అన్నీ తెలుసు. నాకు కోదండరాం, కేసీఆర్ తెలియదు. కలెక్టర్ మాత్రమే తెలుసు. హాస్పిటల్ మా ఇష్టం. ఏం చేయాలో మేం చేస్తాం అని డీఎంహెచ్‌వో దురుసుగా సమాధానం ఇచ్చారని సురేందర్ రెడ్డి ఆరోపించారు. ఉద్యమ నాయకుడు కోదండరాంను అవమానపరిచారని ఆగ్రహం వ్యక్తం చేసిన స్థానికులు, ఉద్యమకారులు బుధవారం పీహెచ్‌సీ ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. తెలంగాణ ఉద్యమకారులను అవమానించిన డీఎంహెచ్‌వో ఉమాగౌరిని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

# ఘనంగా కిరణ్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే, మాజీ కార్పొరేటర్**



**బోయిన్పల్లి, జూలై 01,హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :** ఓల్డ్ బోయిన్ పల్లి బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కిరణ్ కుమార్ గౌడ్ జన్మదిన సందర్భంగా కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మరియు ఓల్డ్ బోయిన్ పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ కిరణ్ కుమార్ గౌడ్ ని శాలువాతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు కిరణ్ కుమార్ గౌడ్ ఆయురారోగ్యాలతో, ఆనందంగా, ప్రజాసేవలో మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు.

# మహబూబాబాద్ జిల్లా ఓబీసీ అబ్జర్వర్‌గా మున్నా జానీకి కీలక బాధ్యత

**పార్టీ బలోపేతంతో పాటు ఓబీసీ వర్గాల అభ్యున్నతే లక్ష్యమని స్పష్టం**



**హైదరాబాద్ పల్స్, జూలై 01, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఓబీసీ విభాగం ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా ఓబీసీ జిల్లా అబ్జర్వర్‌గా మున్నా జానీని నియమించారు. ఈ మేరకు రాష్ట్ర ఓబీసీ విభాగం అధ్యక్షులు, పార్టీ రాష్ట్ర నాయకత్వం ఆయనకు బాధ్యతలు అప్పగించింది. ఈ సందర్భంగా మున్నా జానీ మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి ఈ బాధ్యతలను అప్పగించిన రాష్ట్ర ఓబీసీ విభాగం అధ్యక్షులు, పార్టీ అధిష్ఠానానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ఆశయాలు, సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేస్తూ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అంకితభావంతో కృషి చేస్తానని పేర్కొన్నారు. ముఖ్యంగా ఓబీసీ వర్గాల సమస్యలను రాష్ట్ర నాయకత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు వారి హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం, సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తానని తెలిపారు. పార్టీ కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ ప్రజలకు చేరువయ్యే కార్యక్రమాలను విస్తృతంగా చేపడతానని చెప్పారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా నిజాయితీ, నిబద్ధతతో బాధ్యతలను నిర్వర్తిస్తానని మున్నా జానీ స్పష్టం చేశారు. ఆయన నియామకాన్ని జిల్లా కాంగ్రెస్ నాయకులు, ఓబీసీ విభాగం ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు స్వాగతిస్తూ అభినందనలు తెలిపారు.

# చల్లారని ఫ్లెక్సీ చిచ్చు..!

## సీరియస్ తీసుకున్న పార్టీ అధిష్టానం.?

## పటాన్‌చెరు కాంగ్రెస్ లో గుప్పుమంటున్న గ్రూపు రాజకీయాలు...



**పటాన్ చెరు, హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 01 :**
పటాన్‌చెరులో కాంగ్రెస్ నాయకులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను అదే పార్టీకి చెందిన వారు చింపిన వ్యవహారం కాంగ్రెస్ నేతల మధ్య చిచ్చు పెట్టింది. ఈ వ్యవహారాన్ని సీరియస్ గా తీసుకున్న నేతలు.. ఒకరిపై ఒకరు విరుచుకుపడ్డారు. రామచంద్రపురంలోని బాలాజీ కన్వెన్షన్ హాల్ లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ "సర్" పై 'బి ఎల్ ఏ' లకు అవగాహన.. శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు, బడా నేతలు విచ్చేస్తున్నందున వారి స్వాగతం కోసం స్థానిక కాంగ్రెస్ నేత శాపురం నరసింహారెడ్డి బాలాజీ కన్వెన్షన్ ముఖ ద్వారంలో పెద్ద ఎత్తున ఫ్లెక్సీలు, కటౌట్లు ఏర్పాటు చేశారు. వాటిని కాంగ్రెస్ పార్టీ సొంత నాయకులే చింపేశారు. ఈ చర్యకు సొంత పార్టీ వారే పాల్పడ్డారంటూ ఒక వర్గం నాయకులు ఆరోపణలు గుప్పిస్తున్నారు. దీంతో తీవ్ర నిరుత్సాహానికి గురైన నేతలకు ఫ్లెక్సీలు, కటౌట్లు చింపడం మరింత మనస్థాపానికి గురిచేసింది. దీంతో ఈ వ్యహారాన్ని అధిష్ఠానం దృష్టికి తీసుకు పోవడానికి ఆ వర్గం నాయకులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు.

**వదలమంటున్న నేతలు**

ఫ్లెక్సీల వ్యవహారంతో గ్రూపు రాజకీయాలు ఒక్కసారిగా బయట పడ్డాయి. ఈ విషయమై అధిష్ఠానం కూడా సీరియస్‌గా తీసుకుంటుందా? ఫ్లెక్సీల ఏర్పాటులో ప్రొటోకాల్ పాటించ లేదంటూ స్వయాన నియోజకవర్గ ఇన్చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ బహిరంగంగా ఆరోపణ చేయటంతో పాటు అధిష్ఠానానికి ఫిర్యాదు చేసినట్టు సమాచారం. నేతల మధ్య సమన్వయం, సఖ్యత లేని కారణంగా ఇలాంటి పరిస్థితులు తలేత్తుతున్నాయని కొందరు నేతలు అవేదన వ్యక్తం చేస్తున్నారు. పార్టీలో గ్రూపు రాజకీయలను ప్రొత్సహిస్తున్న నేతల కారణంగా ఇలాంటి పరిస్థితులు చోటు చేసుకుంటున్నాయని వాపోతున్నారు. కుల రాజకీయాల తో కొందరు చిచ్చు పెడుతుండగా.. ఆధిపత్యం కోసం మరి కొందరు పార్టీలో గ్రూపు రాజకీయాలను ప్రోత్స హిస్తూన్నారంటూ కొందరు కాంగ్రెస్ నేతలు బహిరంగంగా విమర్శిస్తున్నారు. కాగా ఇక్కడ వార్డు నేతకూడా సీఎం రేవంత్ రెడ్డి పేరు చెప్పుకుని పెత్తనం చెలాయిస్తున్నందున ఈ పరిస్థితి దాపురించిందని పార్టీలో గుసగుసలు వినిపిస్తున్నాయి.

**అధిష్టానానికి ఫిర్యాదు చేస్తాం.. శాపురం నరసింహా రెడ్డి**

40 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీకి ఒక సామాజిక కార్యకర్తగా సేవలు అందిస్తున్న.. ఓర్వలేక నా ఫ్లెక్సీ చింపారు. నియోజకవర్గ ఇన్చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ ముందు ఉండి మరి ఫ్లెక్సీ చింపించారు. రాజకీయంగా నన్ను ఎదుర్కోవాలి కానీ.. ఫ్లెక్సీలు చింపే సంప్రదాయం మానుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ ఆదేశాల మేరకే పని చేస్తూ ముందుకు సాగుతున్నామని.. వ్యక్తిగత నిర్ణయాలు, పక్కన పెట్టి కాంగ్రెస్ పార్టీకి సేవలు అందిస్తున్నామని తెలిపారు.

# ప్రతి ఇంటికి పట్టా.. ప్రతి కుటుంబానికి ఇల్లు నినాదంతో పోరుబాట

**పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు మంజూరు చేసేవరకు ఉద్యమం ఆగదు**

**ఇండ్లు కూల్చివేత చర్యలను పేదలపక్షాన ప్రతిఘటిస్తాం**

**కొత్తగూడెం, పాల్వంచ పట్టణాల్లో స్థలాలు క్రమబద్ధీకరించి హక్కు కల్పించాలి**

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 01, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**
ప్రతి ఇంటికి పట్టా ప్రతి కుటుంబానికి ఇల్లు' అనే నినాదంతో లాల్ జెండా పార్టీలు ప్రారంభించిన పోరుబాట, లక్ష్యం నెరవేరేవరకు ఆగబోదని, పేదలకు గూడు కల్పించేవరకు పాలకులకు కంటిమీద కునుకులేకుండా చేస్తామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. సిపిఐ, సిపిఎం, న్యూ డెమోక్రసీ, మాస్ లైన్ పార్టీల సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట భారీ ధర్నా నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వామపక్షాల నాయకులు, కార్యకర్తలు, ఇండ్లు లేని వేలాది మంది పేదలు భారీ సంఖ్యలో కలెక్టరేట్‌కు తరలివచ్చి నాలుగుగంటలపాటు ఉదృతంగా ధర్నా కొనసాగించారు. ధర్నా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరైన కూనంనేని ప్రజనుద్దేశించి



మాట్లాడారు. నిరుపేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు మంజూరు చేసేవరకు వామపక్షాల ఆధ్వర్యంలో సాగే ఈ ప్రజా ఉద్యమం ఎంతమాత్రం ఆగదని స్పష్టం చేశారు. కొత్తగూడెం పట్టణ పరిధిలో జీవో నెంబర్ 76ను తక్షణమే పూర్తిస్థాయిలో అమలు చేసి, అర్హులైన నిరుపేదలందరికీ పట్టాల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. అదేవిధంగా పాల్వంచ పరిధిలోని జీవో నెంబర్లు 444, 999, 817, 727, 410 పరిధిలో దశాబ్దాలుగా నమ్ముకుని ఉన్న స్థలాలను తక్షణమే రెగ్యులరైజ్ చేసి అర్హులకు పట్టాలు మంజూరు చేయాలని ప్రభుత్వానికి స్పష్టం చేశారు. సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎం సాయిబాబు మాట్లాడుతూ పేదలు ఎంతో కష్టపడి నిర్మించుకున్న ఇండ్ల కూల్చివేత చర్యలను తక్షణమే మానుకోవాలని, ప్రభుత్వ నిరంకుశ కూల్చివేతలను పేద ప్రజలందరూ ఐక్యంగా ప్రతిఘటించాలని ఆయన పిలుపునిచ్చారు. పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో పేదలు ఇండ్ల స్థలాలను తక్షణమే క్రమబద్ధీకరించి వారికి చట్టబద్ధమైన హక్కు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పేదలు నిర్మించుకున్న ఇండ్లకు వెంటనే ఇంటి నెంబర్లు జారీ చేయాలని, తాగునీరు, విద్యుత్ సౌకర్యం వంటి కనీస వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. గతంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పెండింగ్ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి లబ్ధిదారులకు తక్షణమే అప్పగించాలని డిమాండ్ చేశారు. న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులూ గౌని నాగేశ్వరరావు, మాస్ లైన్ రాష్ట్ర నాయకులు కెచ్చల రంగారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, లేనిపక్షంలో కలెక్టరేట్లను, ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు ముత్యాల విశ్వనాథం, కల్లూరి వెంకటేశ్వరరావు, సరెడ్డి పుల్లారెడ్డి, కొత్తగూడెం మేయర్ మూడ్ గణేష్, సిపిఎం రాష్ట్ర నాయకులు అన్నవరపు కనకయ్య, వామపక్ష పార్టీల జిల్లా నాయకులు నరాటి ప్రసాద్, ఎస్ డి సలీం, సలిగంటి శ్రీనివాస్, రేసు ఎల్లయ్య, పూర్ణచందర్ రావు, కంచర్ల జమలయ్య, మున్నా లక్ష్మీకుమారి, వాసిరెడ్డి మురళి, భూక్యా దస్రు, రాహుల్, ఫహీమ్, ఎం జ్యోతి, లిక్కి బాలరాజు, బ్రహ్మచారి, రేపాకులా శ్రీనివాస్, తుపాకుల నాగేశ్వరరావు, ఎం సతీష్, కుంజా కృష్ణ, పెద్దబోయిన సతీష్, ప్రభాకర్, భాస్కర్, వీరభద్రం, శివ, కార్పొరేటర్లు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# అక్క పెళ్లి, తమ్ముడి చావు.. మధ్యలో 'ఏసుక్రీస్తు సిలువ గుర్తు'

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 01, నంద్యాల జిల్లా :**
క్షణికావేశం.. ఒక నిండు ప్రాణాన్ని బలితీసుకుంది. జూలై 5న పెళ్లి బాజాలు మోగి, బంధుమిత్రుల సందడితో కళకళలాడాల్సిన ఆ ఇంట్లో ఊహించని గుండెకోత మిగిల్చింది. అక్క పెళ్లి సంబరాల్లో మునిగితేలుతూ, మురిసిపోవాల్సిన కన్నకొడుకు శవమై పడి ఉండటాన్ని చూసి ఆ తల్లిదండ్రులు గుండెలు పగిలేలా ఏడుస్తున్న తీరు స్థానికులను కంటతడి పెట్టిస్తోంది. పెళ్లి ఆహ్వాన పత్రికల ముద్రణ విషయంలో తలెత్తిన చిన్న కుటుంబ వివాదం.. ఓ ఇరవై ఏళ్ల యువకుడి ప్రాణాలను బలితీసుకున్న హృదయ విదారక ఘటన నంద్యాల జిల్లాలో చోటుచేసుకుంది.నంద్యాల జిల్లా, కొత్తపల్లి మండలం పెద్ద గుమ్మడాపురం గ్రామానికి చెందిన కురుమయ్య కుమారుడు సంజపోగు కళ్యాణ్ (20). ఈ నెల 5వ తేదీన కళ్యాణ్ సొంత అక్క వివాహం నిశ్చయమైంది. ఈ క్రమంలో పెళ్లికి సంబంధించిన ఆహ్వాన పత్రికలను కుటుంబ సభ్యులు ముద్రించారు. అయితే, ఆ పత్రికలపై 'ఏసుక్రీస్తు సిలువ' గుర్తు ముద్రించడం పట్ల కళ్యాణ్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశాడు. ఆ గుర్తును వెంటనే తొలగించి, కొత్తగా పెళ్లి పత్రికలను ముద్రించాలని తండ్రి కురుమయ్యను కోరాడు.

**మార్చడం సాధ్యం కాదనడంతో మనస్తాపం..**

అయితే ఇప్పటికే పెళ్లి పత్రికల ప్రింటింగ్ అంతా పూర్తయిందని, బంధువులకు పంచాల్సిన ఈ చివరి దశలో వాటిని మళ్లీ మార్చడం సాధ్యం కాదని తండ్రి కురుమయ్య కొడుక్కి సర్దిచెప్పే ప్రయత్నం చేశాడు. కానీ, తండ్రి మాటతో తీవ్ర మనస్తాపానికి, క్షణికావేశానికి గురైన కళ్యాణ్.. ఎవరూ లేని సమయంలో ఇంట్లోనే ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అక్క పెళ్లి ఏర్పాట్లలో అన్నీ తానై చూసుకోవాల్సిన తమ్ముడు.. ఇలా విగతజీవిగా మారడంతో కుటుంబం ఒక్కసారిగా కుప్పకూలిపోయింది.

**గ్రామంలో శోకఛాయలు.. పోలీసుల దర్యాప్తు!**




కుమారుడి మృతదేహాన్ని చూసి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న దృశ్యాలు గ్రామంలోని ప్రతి ఒక్కరినీ కదిలించాయి. పెళ్లి కళతో మెరిసిపోవాల్సిన ఇల్లు.. సూతకపు ఛాయలతో నిండిపోవడంతో పెద్ద గుమ్మడాపురం గ్రామం మొత్తం శోకసంద్రంలో మునిగిపోయింది. ఈ ఘటనపై సమాచారం అందుకున్న కొత్తపల్లి పోలీసులు తక్షణమే ఘటనాస్థలికి చేరుకుని కేసు నమోదు చేశారు. కళ్యాణ్ ఆత్మహత్యకు గల పూర్తి కారణాలపై, అన్ని కోణాల్లో పోలీసులు విచారణ జరుపుతున్నారు.

# గంగమ్మ తల్లి ఆలయానికి వరలక్ష్మి దంపతుల ఉదార విరాళం

### యాదవ సంఘం హర్షం, కృతజ్ఞతలు

**హైదరాబాద్ పల్స్, జూలై 01, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి :**



డోర్నకల్ పట్టణంలో యాదవుల ఆరాధ్య దైవమైన శ్రీ గంగమ్మ తల్లి ఆలయ నిర్మాణం, ప్రతిష్ఠా మహోత్సవ ఏర్పాట్లకు భక్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ వంతు సహకారం అందిస్తున్నారు. ఈ క్రమంలో వరలక్ష్మి దంపతులు అందించిన ఉదార సహకారం అందరి ప్రశంసలను అందుకుంది. గంగమ్మ తల్లి ఆలయ శంకుస్థాపన సందర్భంగా నిర్వహించిన భూమి పూజ కార్యక్రమానికి వారు రూ. 25 వేల నగదు విరాళాన్ని అందజేసి ఆలయ నిర్మాణ కార్యక్రమానికి తమ వంతు బాధ్యతను నిర్వర్తించారు. అనంతరం ఆలయ ప్రతిష్ఠా మహోత్సవాన్ని పురస్కరించుకుని జూలై 4న నిర్వహించనున్న అన్నదాన కార్యక్రమం కోసం 25 కిలోల బియ్యాన్ని అందజేసి భక్తి చాటుకున్నారు. ఆలయ నిర్మాణం, ధార్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను, ఆధ్యాత్మిక విలువలను పెంపొందిస్తాయని భావించి వరలక్ష్మి దంపతులు అందించిన సహకారం అభినందనీయమని యాదవ సంఘం నాయకులు పేర్కొన్నారు. వారి సేవా భావం ఇతర దాతలకు సైతం స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు. ఈ సందర్భంగా వరలక్ష్మి దంపతులను యాదవ సంఘం సభ్యులు ఘనంగా సన్మానించి, ఆలయ అభివృద్ధికి అందించిన ఆర్థిక, ధాన్య సహాయానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలకు వారి సహకారం కొనసాగాలని ఆకాంక్షించారు.

# ఆకుల లింగాపూర్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద మురుగు నీరు.. ఇది క్షమించరాని నిర్లక్ష్యం

**జిల్లా కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకుని బాధ్యులపై, గ్రామ సెక్రటరీపై కఠిన చర్యలు తీసుకోవాలి.**

**బీఎస్పీ అధ్యక్షులు అనుముల తుకారం**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జులై 01, నారాయణ ఖేడ్ :**
నారాయణఖేడ్ నియోజకవర్గం ఆకుల లింగాపూర్ గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద మురుగు నీరు నిలిచి విగ్రహం వైపు ప్రవహించడం అత్యంత అవమానకరమైన, ఖండించదగిన ఘటన అని (బీఎస్పీ) నారాయణఖేడ్ అధ్యక్షులు అనుముల తుకారం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామస్తులు, అంబేద్కర్ సంఘం నాయకులు ఈ సమస్యపై పలుమార్లు సర్పంచ్, గ్రామ సెక్రటరీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆయన విమర్శించారు."భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద మురుగు నీరు పారుతున్నా పట్టించుకోకపోవడం ప్రజాప్రతినిధులు, గ్రామ సెక్రటరీ మరియు సంబంధిత అధికారుల వైఫల్యాన్ని స్పష్టంగా చూపిస్తోంది. ప్రజలు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా స్పందించకపోవడం అత్యంత బాధ్యతారాహిత్యం. రాజ్యాంగాన్ని గౌరవిస్తామని చెప్పుకునే పాలకులు, అధికారులు ఈ పరిస్థితిని ఎలా సమర్థించుకుంటారు?" అని ప్రశ్నించారు.

# 40 క్వింటాల పిడిఎస్ నిలువ చేసిన వ్యక్తి పై కేసు నమోదు...

**ఎవరయినా అక్రమంగా పిడిఎస్ బియ్యం తరలిస్తే కటీన చర్యలు...**




హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 01, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి: రాజపేట మండలం పుట్టగూడెం గ్రామంలో అక్రమంగా పిడిఎస్ బియ్యం డంప్ చేశారనే సమాచారం మేరకు రాజపేట పోలీస్ సిబ్బంది తనికి చేయగా పుట్టగూడెం గ్రామానికి చెందిన భూక్యా నితిన్ తండ్రి రాజు అనే వ్యక్తి తన ఇంటి యందు అక్రమంగా 40 క్వింటాల పిడిఎస్ బియ్యం నిలువ చేయగ వాటిని పంచనామా నిర్వహించి రాజపేట ఎస్ఐ వై.లింగా రెడ్డి కేసు నమోదు చేశామని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ....ఎవరయినా అక్రమంగా పిడిఎస్ బియ్యం తరలించిన డంప్ చేసిన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.


# అలియాబాద్ 7వ వార్డులో ఇందిరమ్మ గృహప్రవేశాల రగడ

**చైర్మన్ శిరీష నియంతలా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు**

**చైర్మన్ శిరీష తీరుపై 7 వ వార్డు కౌన్సిలర్ అసంతృప్తి**



అలియాబాద్ మున్సిపల్ చైర్మన్ శిరీష



7 వ వార్డు కౌన్సిలర్

**అలియాబాద్, జూలై 01,హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :** అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు స్థానిక కౌన్సిలర్‌కు కనీస సమాచారం ఇవ్వకుండా ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం నిర్వహించిన మున్సిపల్ చైర్మన్ శిరీషపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గతంలో కూడా ఇదే తరహాలో కౌన్సిలర్లకు తెలియకుండా కార్యక్రమాలు నిర్వహించడంపై అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. అప్పట్లో పెద్దలు మందలించినప్పటికీ చైర్మన్ తీరులో మార్పు రాలేదని స్థానిక ప్రజా ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వార్డులో జరిగే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై స్థానిక కౌన్సిలర్‌కు కనీస సమాచారం ఇవ్వడం నియమ నిబంధనలు. కానీ చైర్మన్ శిరీష నియంతలా ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారు. ఇది సరైన పద్ధతి కాదు అని ఓ కౌన్సిలర్ పేరు చెప్పడానికి ఇష్టపడకుండా తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక, గృహప్రవేశాల విషయంలో వార్డు కౌన్సిలర్‌ను సంప్రదించకపోవడంతో లబ్ధిదారులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని వాపోయారు. పార్టీ పెద్దలు జోక్యం చేసుకుని చైర్మన్ తీరు మార్చాలని, అందరినీ కలుపుకుని పోవాలని కౌన్సిలర్లు కోరుతున్నారు.

# విషాద వేళ బాధిత కుటుంబానికి అండగా నిలిచిన జీఎంఆర్ ఫౌండేషన్

**అంత్యక్రియలకు వెంటనే ఆర్థిక సహాయం**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 01, నారాయణ ఖేడ్ :** మనూర్ మండలం ఉసిరికపల్లి గ్రామానికి చెందిన బి ఆర్ యస్ పార్టీ కార్యకర్త గుడిమీ నర్సిగౌండ ఆకస్మిక మరణం స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ విషయం తెలుసుకున్న వెంటనే జీఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్, బి ఆర్ యస్ పార్టీ నాయకులు గుల్లపు మచ్చేందర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.విషాద సమయంలో బాధిత కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో మచ్చేందర్ అంత్యక్రియల నిర్వహణ కోసం తక్షణ ఆర్థిక సహాయం అందించాలని ఆదేశించారు. ఆయన సూచనల మేరకు జీఎంఆర్ టీం సభ్యులు ఉసిరికపల్లి గ్రామానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, పార్టీ నాయకులు జీఎంఆర్ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలను అభినందిస్తూ, ప్రజల కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ ముందుండి అండగా నిలుస్తున్న మచ్చేందర్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజేందర్ రావు, బి ఆర్ యస్ పార్టీ గ్రామ అధ్యక్షులు విఠల్, మారుతి రావు పటేల్, మనూర్ మండల బి ఆర్ యస్ పార్టీ అధ్యక్షులు వెంకటరావు, సంతోష్ రావు, మొగులను సాబ్, మైబు సాబ్, మణయ్య , ఉసిరికపల్లి ఉపసర్పంచ్ గంగారం, పవన్, యాదయ్య, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్యుల సేవలు వెలకట్టలేనివి...

**మానవ హక్కుల కమిటీ మండల అధ్యక్షులు దూడల సాగర్**



హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 01, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : వైద్యుల సేవలు వెలకట్టలేనివని జాతీయ మానవ హక్కుల కమిటీ ఆలేరు మండల అధ్యక్షులు దూడల సాగర్ అన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవం పురస్కరించుకొని కొలనుపాకలో ఆలేరు గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడు అంకం శ్రీనివాసును ఘనంగా సన్మానించి వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు మాసాపేట రాజు గౌడ్, బైరి విశ్వనాథం, గుండె యాదగిరి, కావడి శ్రీకాంత్, తదితరులు ఉన్నారు.

# దిగ్వాల్ పాఠశాల సిబ్బందిని అభినందించిన ప్రత్యేక అధికారి సోమేశ్వర్ రావు

**- ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం**

**- దిగ్వాల్ పాఠశాలను అభినందించిన ప్రత్యేక అధికారి సోమేశ్వర రావు**






**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 01, జహీరాబాద్ :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, దిగ్వాల్‌లో బుధవారం మండల ప్రత్యేక అధికారి సోమేశ్వర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు మండల విద్యాధికారి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ జాకీర్ హుస్సేన్, ఎంపీఇఓ వెంకట రెడ్డి, దిగ్వాల్ గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్ పాల్గొన్నారు. తనిఖీ సమయంలో మధ్యాహ్న భోజన కార్యక్రమం, టాయిలెట్లు, పాఠశాల తోట గార్డెన్, పాఠశాల నిర్వహణ తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించారు. విద్యార్థులతో ప్రత్యక్షంగా చర్చించి, వారితో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. పాఠశాల వాతావరణం, ఉపాధ్యాయుల పనితీరు, విద్యార్థుల విద్యా ప్రగతిపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, ప్రతి సంవత్సరం ట్రిపుల్ ఐటీ బాసరలో ఇంజనీరింగ్ కోర్సుకు విద్యార్థులు ఎంపిక కావడం ఎంతో గర్వకారణమని పేర్కొని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను అభినందించారు. అలాగే అక్షయపాత్ర ద్వారా అందిస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించి, భోజనం రుచి చూసి ప్రశంసలు తెలియజేశారు.అనంతరం దిగ్వాల్‌లోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల జూనియర్ కళాశాలను కూడా ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడి కిచెన్, టాయిలెట్లు, స్టోర్ గదులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసి, భోజనం మంచి నాణ్యతతో ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# బాధితులకు అండగా 'భరోసా' : షాద్‌నగర్ డీసీపీ శిరీష

**గృహహింస, లైంగిక వేధింపులు, కుటుంబ సమస్యలతో బాధపడుతున్న మహిళలకు తక్షణ సహాయం అందించేందుకు తెలంగాణ పోలీసులు మహిళల అభివృద్ధి సాధికారిక కేంద్రాలను ఏర్పాటు చేశారని షాద్‌నగర్ డీసీపీ శిరీష అన్నారు.**

హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 01, షాద్‌నగర్ : గృహహింస, లైంగిక వేధింపులు, కుటుంబ సమస్యలతో బాధపడుతున్న మహిళలకు తక్షణ సహాయం అందించేందుకు తెలంగాణ పోలీసులు మహిళల అభివృద్ధి సాధికారిక కేంద్రాలను ఏర్పాటు చేశారని షాద్‌నగర్ డీసీపీ శిరీష అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో మహిళా భద్రతా విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీడీడబ్ల్యూ భరోసా ఫ్యామిలీ కౌన్సెలింగ్ కేంద్రాన్ని బుధవారం



డీసీపీ శిరీష ప్రారంభించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ మహిళల అభివృద్ధి సాధికారిక (సీడీడబ్ల్యూ) కేంద్రాల్లో బాధితులకు చట్టపరమైన సలహాలు, మానసిక పరామర్శ, కుటుంబ కౌన్సెలింగ్‌తో పాటు అవసరమైన అన్ని సహాయ సేవలను ఒకే చోట అందిస్తామని తెలిపారు.కేంద్రాల ముఖ్యఉద్దేశం గృహహింస బాధితులకు 100 శాతం ఉచిత, సురక్షిత కౌన్సెలింగ్ అందించడమేనని పేర్కొన్నారు. షాద్‌నగర్ జోన్ పరిధిలోని ఆరు పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న బాధితులు ఎలాంటి భయాందోళనలు లేకుండా ముందుకు వచ్చి ఈ సేవలను వినియోగించుకోవాలని డీసీపీ సూచించారు. కుటుంబాలను కాపాడేందుకు, గొడవలను సామరస్యపూర్వకంగా పరిష్కరించేందుకు ఈ సాధికారిక కేంద్రాలు కీలకంగా ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ ఏసీపీ లక్ష్మీనారాయణ, సీఐ సీతారాం, సీడీడబ్ల్యూ సెంటర్ కౌన్సెలర్ ప్రసన్న లక్ష్మి, రిసెప్షనిస్ట్ అనిత, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నిస్వార్థ సేవలే వైద్యుల మహోన్నతతకు నిదర్శనం

**ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా సేవలందిస్తున్న డాక్టర్లకు చేయూత ట్రస్ట్ ఘన సన్మానం**

**డాక్టర్స్ డే సందర్భంగా మొరంపల్లి బంజర పీహెచ్‌సీలో వైద్య సిబ్బందికి అభినందనలు**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 01, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :** ప్రాణాలను కాపాడే పవిత్రమైన వృత్తి వైద్యం అని, నిస్వార్థ సేవలతో సమాజానికి అండగా నిలిచే వైద్యులు నిజమైన దేవదూతలని చేయూత ట్రస్ట్ ప్రతినిధులు కొనియాడారు. అంతర్జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా బుధవారం బూర్గంపహాడ్ మండలంలోని మొరంపల్లి బంజర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ నగేష్‌ను చేయూత ట్రస్ట్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ, తాము అప్పుడప్పుడు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుంటే, వైద్యులు మాత్రం ప్రతి రోజూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు నిరంతరం శ్రమిస్తూ సమాజానికి అపూర్వమైన సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. రోగిని చిరునవ్వుతో పలకరించడం కూడా చికిత్సలో భాగమేనని, మానవత్వంతో కూడిన వైద్యం అనేక ప్రాణాలకు భరోసానిస్తుందని అన్నారు. గత రెండు నెలలుగా మొరంపల్లి బంజర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ నగేష్ తన సేవలతో ప్రజల మన్ననలు పొందుతున్నారని కొనియాడారు. ఈ స్వల్ప వ్యవధిలోనే సుమారు 13కు పైగా ఉచిత ప్రసవాలు విజయవంతంగా నిర్వహించడం, పల్స్ పోలియో కార్యక్రమాన్ని నూటికి నూరు శాతం విజయవంతం చేయడం ఆయన సేవా దృక్పథానికి నిదర్శనమని తెలిపారు. ప్రభుత్వ వైద్యం ప్రతి నిరుపేద కుటుంబానికీ చేరేలా పక్కా ప్రణాళికతో పనిచేస్తూ, ఉచిత ప్రసవాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గించడంతో పాటు తల్లి-శిశు ఆరోగ్య పరిరక్షణలో ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న వైద్య బృందాన్ని వారు అభినందించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా అందుతున్న నాణ్యమైన వైద్య సేవలు గ్రామీణ ప్రజలకు ఎంతో భరోసానిస్తున్నాయని



పేర్కొన్నారు.వైద్యాధికారి డాక్టర్ నగేష్‌తో పాటు ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్క వైద్య, పారామెడికల్ సిబ్బంది సేవలను కొనియాడుతూ, భవిష్యత్తులో వైద్యశాఖకు చేయూత ట్రస్ట్ తరఫున అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చేయూత ట్రస్ట్ వైస్ చైర్మన్ కే. నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి జక్కిరెడ్డి మల్లారెడ్డి, సభ్యుడు సెనగ మల్లేష్, సీహెచ్ఓ విజయ, హెచ్‌వీఓలు రమణ, వెంకట నరసమ్మ, ఫార్మసిస్ట్ తులసి, ల్యాబ్ టెక్నీషియన్ రామ నరసయ్య, ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు, వైద్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉస్మానియా ఆస్పత్రి రికార్డ్..దేశంలోనే ఒకేసారి ఒకేవ్యక్తికి 5 అవయవాల మార్పిడి!

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 01, తెలంగాణ బ్యూరో:** తెలంగాణ రాష్ట్ర వైద్య రంగం అనేక సంచలనాలను నమోదు చేస్తుంది. ఇటీవల 2000 కిడ్నీ మార్పిడి ఆపరేషన్లతో నిమ్స్ దక్షిణ భారతదేశంలో ఈ ఘనత సాధించిన తొలి ప్రభుత్వ ఆస్పత్రిగా సరికొత్త రికార్డును సృష్టించగా తాజాగా ఉస్మానియా హాస్పిటల్ వైద్యులు ఒకేసారి రోగికి 5 అవయవాలను విజయవంతంగా మార్పిడి చేసి రికార్డు సృష్టించారు.

**ఒకే రోగికి ఒకేసారి ఐదు అవయవాల మార్పిడి**

హైదరాబాద్‌లోని ఉస్మానియా జనరల్ హాస్పిటల్ వైద్యులు మరోసారి కొత్త రికార్డును నమోదు చేశారు. దేశంలోనే తొలిసారిగా ఒకే రోగికి ఒకేసారి ఐదు అవయవాలను (మల్టీ-విసెరల్ ట్రాన్స్‌ప్లాంట్) విజయవంతంగా మార్పిడి చేశారు. ఈ అత్యంత క్లిష్టమైన శస్త్రచికిత్స 36 గంటల పాటు నిరంతరం కొనసాగింది.సిరిసిల్లకు చెందిన 30 ఏళ్ల యువ ఇంజినీర్‌కు ఈ అరుదైన ఆపరేషన్ నిర్వహించారు.

**ఒకేసారి 5 అవయవాలు.. దేశవ్యాప్తంగా ఇదే తొలి శస్త్ర చికిత్స**

కడుపు, డ్యూడినమ్, ప్యాంక్రియాస్, చిన్నపేగు, పెద్దపేగు అవయవాలను ఒకేసారి విజయవంతంగా మార్పిడి చేయడం దేశవ్యాప్తంగా ఇదే తొలి శస్త్ర చికిత్స. ఈ విజయం తెలంగాణ ప్రభుత్వ వైద్యరంగ ప్రతిష్ఠను మరింత ఉన్నత స్థాయికి చేర్చింది. ఈ క్లిష్టమైన శస్త్రచికిత్సను ఉస్మానియా హాస్పిటల్ సీనియర్ డాక్టర్ల బృందం నిర్వహించింది.

**చారిత్రాత్మక విజయంపై హర్షం వ్యక్తం చేసిన మంత్రి దామోదర రాజనర్సింహ**

అనస్థీషియా, నర్సింగ్, క్రిటికల్ కేర్ బృందాలు సహా మొత్తం వైద్యసిబ్బంది ఈ శస్త్ర చికిత్స కోసం అంకితభావంతో పని చేశారు. ప్రస్తుతం రోగి పరిస్థితి స్థిరంగా ఉందని, పోస్ట్ ఆపరేటివ్ కేర్ కొనసాగుతోందని హాస్పిటల్ వర్గాలు తెలిపాయి. రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఈ చారిత్రాత్మక విజయంపై హర్షం వ్యక్తంచేశారు.దేశంలోనే తొలిసారిగా ఇంత క్లిష్టమైన మల్టీ-విసెరల్ ట్రాన్స్‌ప్లాంట్‌ను విజయవంతంగా నిర్వహించడం తెలంగాణ వైద్యరంగానికి గర్వకారణమని మంత్రి అభినందించారు.

ప్రపంచ స్థాయి వైద్య సేవలు తెలంగాణాలో అందుతున్నాయన్న మంత్రి



ప్రాణాలను కాపాడటానికి అంకితభావంతో పని చేసిన వైద్యులు, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వ హాస్పిటళ్లలో అత్యాధునిక, ప్రపంచ స్థాయి వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయనడానికి ఉస్మానియా హాస్పిటల్ ఘనత ఉదాహరణ అని మంత్రి పేర్కొన్నారు.ఈ సాహసోపేతమైన ఆపరేషన్‌లో పాల్గొన్న అన్ని డిపార్ట్‌మెంట్ల వైద్యులు, సిబ్బందిని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. తెలంగాణలో ప్రభుత్వ ఆసుపత్రులు అందిస్తున్న అత్యాధునిక వైద్య సేవలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు

# ప్రైవేట్ విద్య పేరుతో దోపిడీకి అడ్డుకట్ట వేయాలి

### బ్రిలియంట్ స్కూల్ లో అక్రమ విక్రయాలపై విద్యార్థి సంఘాల ఆందోళన

### అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర విమర్శలు.

**హైదరాబాద్ పల్స్, జూలై 01, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి :** డోర్నకల్ పట్టణంలోని బ్రిలియంట్ స్కూల్‌లో విద్యార్థులకు అవసరమైన పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, టైలు, బెల్టులు, హాస్టల్ సామగ్రిని పాఠశాల యాజమాన్యమే విక్రయిస్తూ తల్లిదండ్రులపై అదనపు ఆర్థిక భారం మోపుతోందని ఆరోపిస్తూ డీఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ, యూఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ఎదుట ఆందోళన చేపట్టి విద్యా రంగంలో జరుగుతున్న అక్రమాలను అరికట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ, ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యను సేవగా కాకుండా వ్యాపారంగా మార్చి తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకోకుండా అధిక ఫీజులు, బలవంతపు కొనుగోళ్లతో ఇబ్బందులకు గురిచేస్తున్నాయని విమర్శించారు.




మార్కెట్‌లో అందుబాటులో ఉన్న పుస్తకాలు, యూనిఫాంలను కొనుగోలు చేసే అవకాశం ఇవ్వకుండా పాఠశాల బుక్ స్టాల్ నుంచే కొనుగోలు చేయాలని ఒత్తిడి చేయడం విద్యా నిబంధనలకు విరుద్ధమని పేర్కొన్నారు. అదేవిధంగా, అదే ప్రాంగణంలో నిర్వహిస్తున్న ప్రైమరీ వండర్ కిడ్స్ పాఠశాల కార్యకలాపాలపై కూడా సమగ్ర విచారణ జరిపి, నిబంధనల ఉల్లంఘనలు ఉన్నట్లయితే వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యాసంస్థల పేరుతో జరుగుతున్న అక్రమ వాణిజ్యాన్ని అరికట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా డీఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి కేలోత్ సాయికుమార్, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి బోనగిరి మధు, యూఎస్ఎఫ్ఐ జిల్లా నాయకుడు మాలోత్ శాంతికుమార్ మాట్లాడుతూ, నిబంధనలను ఉల్లంఘిస్తున్న విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే గుర్తింపును రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్య వైఖరిపైనా వారు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సమస్యను వివరించేందుకు జిల్లా, మండల విద్యాశాఖ అధికారులకు పలుమార్లు ఫోన్ చేసినప్పటికీ స్పందించలేదని, ప్రజా సమస్యల పట్ల బాధ్యతతో వ్యవహరించాల్సిన అధికారులు మౌనం పాటించడం బాధాకరమని అన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రుల హక్కుల పరిరక్షణ కోసం తమ ఉద్యమం కొనసాగుతుందని, ప్రభుత్వం వెంటనే స్పందించి విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఎఫ్ఐ నాయకులు సూర్యప్రకాశ్, దేవేందర్, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు మునగాల మహేష్, నాయకులు పార్థు, షాబీర్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ‘నయారా ఎనర్జీ’... భారీగా తగ్గిన పెట్రోల్, డీజిల్ రేట్లు!

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 01, సెంట్రల్ డెస్క్ :** నిత్యం పెరుగుతున్న ధరలతో అల్లాడిపోతున్న దేశంలోని వాహనదారులకు ప్రైవేట్ రంగ చమురు దిగ్గజం ‘నయారా ఎనర్జీ’ అదిరిపోయే ఊరటనిచ్చింది. దేశవ్యాప్తంగా తమ రీటైల్ నెట్‌వర్క్‌లో పెట్రోల్ ధరను లీటరుకు ఏకంగా రూ. 5, డీజిల్ ధరను లీటరుకు రూ. 3 మేర తగ్గిస్తున్నట్లు బుధవారం ప్రకటించింది. గత రెండేళ్ల కాలంలో దేశంలో ఇంధన ధరలను తగ్గించిన మొదటి చమురు సంస్థగా నయారా నిలిచింది. పశ్చిమ ఆసియాలో నెలకొన్న రాజకీయ ఉద్రిక్తతలు సడలడంతో అంతర్జాతీయ ముడిచమురు ధరలు గణనీయంగా పడిపోవడమే ఇందుకు ప్రధాన కారణం.దేశవ్యాప్తంగా ఉన్న నయారా ఎనర్జీకి చెందిన 7,000 కంటే ఎక్కువ పెట్రోల్ బంకులలో ఈ సవరించిన నూతన ధరలు జూలై 1, 2026 నుంచు తక్షణమే అమల్లోకి వచ్చాయి. అయితే వాహనదారులకు లభించే అంతిమ రీటైల్ విక్రయ ధరలు వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు విధించే స్థానిక పన్నులు, వ్యాట్ రేట్ల ఆధారంగా ప్రాంతాన్ని బట్టి మారుతూ ఉంటాయి.

**ధరల తగ్గుదలకు కారణం ఇదే!**

గత కొన్ని వారాలుగా పశ్చిమ ఆసియాలో ఉద్రిక్తతలు పూర్తిగా సడలడం, కీలకమైన సముద్ర రవాణా మార్గాలలో ప్రయాణం తిరిగి ప్రారంభం కావడంతో గ్లోబల్ మార్కెట్‌లో ముడిచమురు సరఫరా మెరుగైంది. గతంలో ఇరాన్ వివాదం కారణంగా చమురు ధరలు పెరగడంతో, మార్చి 26న నయారా ధరలను పెంచిన సంగతి తెలిసిందే. తాజా నిర్ణయంతో నయారా సంస్థ ఆ పెంచిన ధరలను పూర్తిగా రద్దు చేసినట్లు అయింది. కాగా, గుజరాత్‌లోని వాడినార్‌లో ఉన్న 20 మిలియన్ టన్నుల సామర్థ్యం గల పెద్ద రిఫైనరీ పనులను విరామం తర్వాత నయారా ఎనర్జీ విజయవంతంగా పునఃప్రారంభించింది. ప్రస్తుతం ఇది దేశీయ ఇంధన డిమాండ్‌ను తీర్చడానికి పూర్తి సామర్థ్యంతో నడుస్తోంది.

**ప్రభుత్వ సంస్థల బంకుల్లో పరిస్థితి ఏంటి?**

ప్రైవేట్ సంస్థ నయారా ఎనర్జీ ధరలను తగ్గించినప్పటికీ, ప్రభుత్వ రంగ చమురు సంస్థలైన ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, భారత్ పెట్రోలియం, హిందుస్థాన్ పెట్రోలియం మాత్రం తమ ధరలలో ఎలాంటి మార్పులు చేయలేదు. దేశంలోని 90 శాతానికి పైగా బంకులు ప్రభుత్వ ఆధీనంలోనే చమురు విక్రయాలు జరుపుతున్నాయి. ఉదాహరణకు న్యూఢిల్లీలో ఐఓసీ బంకుల్లో పెట్రోల్ లీటరుకు రూ. 102.12, డీజిల్ రూ. 95.20 వద్దే స్థిరంగా కొనసాగుతోంది.

**వాహనదారుల ఆశలు..**

ప్రైవేట్ సంస్థ నయారా ఎనర్జీ చూపిన ఈ మార్గంలోనే, రాబోయే రోజుల్లో ప్రభుత్వ యాజమాన్యంలోని ఇతర చమురు సంస్థలు కూడా ధరలను తగ్గిస్తాయేమోనని




సామాన్య వాహనదారులు ఎంతగానో ఆశిస్తున్నారు. ఒకవేళ ప్రభుత్వ సంస్థలు కూడా ఇదే బాట పడితే దేశవ్యాప్తంగా లీటరు పెట్రోల్, డీజిల్ ధరలు మరింత దిగిరావడం ఖాయం!

# తింటే ప్రాణాలు పోవాల్సిందే! స్నాక్స్ ప్యాకెట్లో బల్లి..!

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 01, సెంట్రల్ డెస్క్ :** ప్రజలారా... హోటళ్లు, స్వీట్ హౌస్‌లలో కలర్‌ఫుల్‌గా కనిపిస్తున్న తినుబండారాలను చూసి మోసపోకండి! పిల్లలు ఇష్టంగా తింటున్నారని మార్కెట్లో దొరికే స్నాక్స్‌ను నేరుగా వారి నోటికి అందించే ముందు ఒక్కసారి పరిశీలించండి. ఎందుకంటే, అక్కడ శుభ్రతకు పాతరేస్తున్నారు. కాసుల కక్కుర్తితో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. ఇటీవల రాజన్న సిరిసిల్ల జిల్లాను వణికించిన పానీపూరి ఘటన మరువకముందే... తాజాగా జిల్లా కేంద్రంలో వెలుగుచూసిన మరో దారుణం ఆహార భద్రతపై తీవ్ర ఆందోళన రేకెత్తిస్తోంది.

**తెరచి చూస్తే షాక్.. బంధువులాంటి బల్లి!**

సిరిసిల్ల పట్టణానికి చెందిన చందు అనే వినియోగదారుడు తన పిల్లల కోసం స్థానిక ‘బాలాజీ స్వీట్ హౌస్’ లో భూంది కార, రింగ్స్, గాటు వంటి స్నాక్స్ కొనుగోలు చేశాడు. ఎంతో ఇష్టంగా తింటారనే ఆశతో ఇంటికి తీసుకెళ్లి ఆ ప్యాకెట్లను తెరచి చూడగా ఒక్కసారిగా గుండె గుభేల్మంది. ఆ స్నాక్స్ మధ్యలో చనిపోయిన బల్లి కనిపించడంతో ఆ కుటుంబం తీవ్ర దిగ్భ్రాంతికి గురైంది. ఒకవేళ గమనించకుండా ఆ విషపూరిత ఆహారాన్ని పిల్లలు తిని ఉంటే పరిస్థితి ఏంటనే ఆలోచనే వారిని వణికించింది.

**”ఇంకో కిలో ఎక్కువ తీసుకోపో” అంటూ యజమాని నిర్లక్ష్యం!**

ఆహార పదార్థాల్లో బల్లి వచ్చిన విషయాన్ని పట్టుకుని బాధితుడు చందు సదరు స్వీట్ హౌస్ యజమాని వద్దకు వెళ్లాడు. తప్పు తెలుసుకుని క్షమాపణ చెప్పాల్సింది పోయి, ఆ యజమాని బాధ్యతారాహిత్యంగా, దురుసుగా ప్రవర్తించాడు. “అయితే ఏమైంది.. ఇంకో కిలో ఎక్కువ తీసుకోపో” అంటూ నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడం అక్కడున్న వారిని సైతం విస్మయానికి గురిచేసింది. వ్యాపార వాణిజ్యాల కోసం ప్రజల ఆరోగ్యాలను పణంగా పెట్టడమే కాకుండా, ప్రశ్నించిన వినియోగదారులపై ఇంత అహంకారాన్ని ప్రదర్శించడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**అసలు ఫుడ్ సేఫ్టీ అధికారులు ఉన్నారా.. లేరా?**

వరుసగా జరుగుతున్న ఇటువంటి ఘటనలతో సిరిసిల్ల ప్రజలు హోటళ్లు, స్వీట్ స్టాళ్లలో తినుబండారాలు కొనాలంటేనే హడలిపోతున్నారు. జిల్లాలో అసలు ఫుడ్ సేఫ్టీ అధికారులు ఉన్నారా లేరా? ఉంటే వారు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహిస్తున్నారా? అనే ప్రశ్నలు ఇప్పుడు బహిరంగంగా వినిపిస్తున్నాయి. కేవలం ఏదైనా ఘటన జరిగినప్పుడు మాత్రమే హడావుడి చేయడం కాకుండా, నిరంతరం నిఘా ఉంచాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



**తక్షణ డిమాండ్..**

ఈ బాలాజీ స్వీట్ హౌస్ ఘటనపై సంబంధిత ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి పూర్తిస్థాయి విచారణ జరపాలి. నిబంధనలు ఉల్లంఘించి, ప్రజల ప్రాణాలతో ఆడుకుంటూ, దురుసుగా ప్రవర్తించిన సదరు స్వీట్ హౌస్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలి. అప్పుడే మిగతా వ్యాపారుల్లో భయం ఉంటుంది.

**వినియోగదారులకు అలర్ట్..**

బయట కొనే ఏ ఆహార పదార్థమైనా, ప్యాకెట్లనైనా పిల్లలకు ఇచ్చే ముందు పూర్తిగా తనిఖీ చేసుకోండి. ఏమాత్రం తేడా ఉన్నా ప్రశ్నించండి, అధికారుల దృష్టికి తీసుకెళ్లండి. ఆరోగ్యం విషయంలో అప్రమత్తంగా ఉండటమే మనకు శ్రీరామరక్ష!

## ఎనర్జీ డ్రింక్స్ బ్రాండ్లకు ఎఫ్.ఎస్.ఎస్.ఎ.ఐ షాక్.. ‘ఎనర్జీ బూస్టర్’ ప్రకటనలపై నిషేధం

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 01, సెంట్రల్ డెస్క్:** బహిరంగ మార్కెట్లలో లభ్యమయ్యే ఎనర్జీ డ్రింక్స్, వాటి ప్యాకేజింగ్‌పై ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్.ఎస్.ఎస్.ఎ.ఐ) కీలక ప్రకటన చేసింది. దేశంలో ‘ఎనర్జీ డ్రింక్’, అలాంటి ఇతర ఉత్పత్తులకు సంబంధించి ఎఫ్ఎస్-ఎస్ఏఐ ఎలాంటి ప్రత్యేక ప్రమాణాలను నోటిఫై చేయలేదని స్పష్టం చేసింది. ఆహార భద్రత ప్రమాణాల నిబంధనల పరిధిలోని ఫుడ్ కేటగిరీ సిస్టమ్ అనేది ఉత్పత్తుల పేర్లు, లేబ్లింగ్ ప్రయోజనాల కోసం ఉద్దేశించినది




కాదని పేర్కొంది.ఈ క్రమంలోనే ఆ కేటగిరీల ఆధారంగా బ్రాండ్ల లేబ్లింగ్ కూడా ఇక మీదట ఉండకూడదని ఎఫ్.ఎస్.ఎస్.ఎ.ఐ తెలిపింది. అదేవిధంగా ఆహార ఉత్పత్తులపై వినియోగదారులను ఆకర్షించేలా చేసే కొన్ని రకాల ప్రకటనలను ఎఫ్.ఎస్.ఎస్.ఎ.ఐ పూర్తిగా నిషేధించింది. ముఖ్యంగా ‘శరీరానికి, మనస్సుకు ఉత్తేజాన్ని ఇస్తుంది’, ఏకాగ్రతను పెంచుతుంది, సాధారణ బలహీనత నివారణకు తోడ్పడుతుంది.. అంటూ పదాలను యాడ్స్‌లో వాడేందుకు వీలు దేదని తేల్చిచెప్పింది. ఇక నుంచి నిబంధనల ప్రకారం.. ఆహార ఉత్పత్తులపై ఇలాంటి తప్పుదోవ పట్టించే నిబంధనలను, ప్రకటనలను అనుమతించేది లేదని, ఒకవేళ అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఎఫ్.ఎస్.ఎస్.ఎ.ఐ వార్నింగ్ ఇచ్చి

## ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతూ ప్రజల ప్రశంసలు పొందుతున్న సర్పంచ్ దత్తు

### దోసపల్లీ గ్రామంలో సర్పంచ్ దత్తు, సేవలు, జోర్, జోరుగా



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జులై 01, నారాయణ ఖేడ్ :** మనూర్,మండల్, దోసపల్లి, గ్రామం బిరధర్, దత్తు,ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతూ ప్రజల ప్రశంసలు అందుకుంటున్నారు. గ్రామంలోని ప్రతి ఆడపడుచు పెళ్లికి “కళ్యాణ మస్తు” పథకం ద్వారా రూ.11,016/- ఆర్థిక బహుమతిని అందజేస్తామని ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ తాజాగా మరో కుటుంబానికి సహాయం అందించారు. దోసపల్లీ గ్రామానికి చెందిన అశ్విని వివాహం జూకల్ గ్రామానికి చెందిన రాజశేఖర్ తో బుధవారం వివాహము జరగగా ఈ సందర్భంగా ఆమె తల్లిదండ్రులు సేరి తేజమ్మ సిద్ధిరాం కు సర్పంచ్ దత్తు బిరధర్ రూ.11,016/- కళ్యాణ మస్తు బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నిజాయితీగా అమలు చేస్తున్న సర్పంచ్ దత్తు బిరధర్ ని అభినందించారు. గ్రామ అభివృద్ధితో పాటు ప్రజల సంక్షేమానికి ఎల్లప్పుడూ కృషి చేస్తున్నారని కొనియాడారు. దోసపల్లిలో నలుగురు ఆడపడుచుల వివాహం కాగా ఈ మేరకు నలుగురికి ఆర్థిక సాయం అందజేసినట్లు సర్పంచ్ బిరాధ దత్తు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చెత్త వేస్తే రూ.10 వేల జరిమానా

### - చర్ల పంచాయతీ కార్యదర్శి రాంబాబు హెచ్చరిక



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 01, భద్రాద్రి కొత్తగూడెం :** చర్ల మండల కేంద్రంలో ప్రజారోగ్యం, పరిశుభ్రతకు భంగం కలిగించే విధంగా రహదారుల వెంట చెత్త వేస్తే 10 వేల వరకు జరిమానా విధిస్తామని చర్ల మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి రాంబాబు తెలిపారు. పాతచర్ల, వెంకటాపురం ప్రధాన రహదారి వెంట కొందరు వ్యాపారులు మాంసం, కూరగాయల వ్యర్థాలు, చెత్త, పడవేస్తుండటంతో తీవ్ర దుర్వాసన వెదజల్లుతోందని, ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామ పంచాయతీకి ఫిర్యాదు చేయడంతో స్పందించిన పంచాయతీ కార్యదర్శి బుధవారం రాత్రి ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేసి చెత్తను రహదారి పక్కన పడవేస్తున్న ఓ వ్యాపారిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని జరిమానా విధించారు. ఇకపై ఎవరైనా రహదారుల వెంట చెత్త, మాంసపు వ్యర్థాలు, కూరగాయల వ్యర్థాలు వేస్తే రూ. 10 వేల వరకు జరిమానాతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు గ్రామ పరిశుభ్రతను కాపాడేందుకు సహకరించాలని, చెత్తను నిర్దేశిత ప్రదేశాల్లో మాత్రమే వేయాలని మండల ప్రజలకు తెలిపారు.

## పదవీ విరమణ పొందిన వారిని ఘనంగా సన్మానించిన మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీవాణి

### భువనగిరి మున్సిపాలిటీలో ఘనంగా ఉద్యోగ విరమణ కార్యక్రమం




**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 01, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** భువనగిరి పురపాలక సంఘం కార్యాలయంలో 61 సంవత్సరాల వయస్సు నిండి పదవీ విరమణ చేసిన ఇద్దరు ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. పబ్లిక్ హెల్త్ వర్కర్ శ్రీమతి సల్ల జయలక్ష్మి మరియు టైమ్ స్కేల్ ఉద్యోగి పొట్ట జగన్ పదవీ కాలాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ వారిని శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ... జయలక్ష్మి జగన్ మున్సిపాలిటీకి ఎనలేని సేవలు అందించారు. వారి అంకితభావం, క్రమశిక్షణ యువ ఉద్యోగులకు ఆదర్శంఅని అన్నారు పదవీ విరమణ తర్వాత కూడా వారు ఆయురారోగ్యాలతో, సంతోషంగా ఉండాలని” ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ శ్రీమతి పొతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ కే. చంద్రప్రకాష్ రెడ్డి, ఇతర మున్సిపల్ అధికారులు, సిబ్బంది మరియు పదవీ విరమణ చేసిన ఉద్యోగుల కుటుంబ సభ్యులు పాల్గొన్నా రు

## ‘మగాళ్లను చంపడం ఎలా?’.. నెట్టింట హాట్ టాపిక్‌గా మెట్రోలో యువతి చదివిన పుస్తకం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 01, తెలంగాణ బ్యూరో:** సాధారణంగా ప్రయాణాల్లో పుస్తకాలు చదవడం చాలామందికి అలవాటు. అయితే, మెట్రోలో ప్రయాణిస్తున్న ఓ యువతి చదువుతున్న పుస్తకం మాత్రం ఇప్పుడు సోషల్ మీడియాలో సంచలనంగా మారింది. ప్రశాంతంగా కూర్చున్న ఆ యువతి చదువుతున్న పుస్తకం టైటిల్.. (మగాళ్లను చంపి తప్పించుకోవడం ఎలా?). ఈ వీడియోకు నెట్టింట ఏకంగా మిలియన్ల వ్యూస్, లక్షలకు పైగా లైక్స్ రావడం గమనార్హం.

## భారత్, పాక్ ఖైదీల జాబితాల మార్పిడి.. పాక్ జైళ్లలో 198 మంది భారత మత్స్యకారులు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 01, సెంట్రల్ డెస్క్:**
భారత్, పాకిస్తాన్ దేశాలు తమ ఆధీనంలో ఉన్న పౌర ఖైదీలు, మత్స్యకారుల తాజా జాబితాలను పరస్పరం మార్చుకున్నాయి. న్యూఢిల్లీ, ఇస్లామాబాద్‌లలో ఒకేసారి ఏకకాలంలో ఈ ప్రక్రియ ముగిసింది. ఇరు దేశాల మధ్య దౌత్యపరంగా ఉన్న ఒప్పందాల ప్రకారం ఈ వివరాలను ఇరుపక్షాలు షేర్ చేసుకున్నాయి. భారత్ అందించిన వివరాల ప్రకారం.. ప్రస్తుతం మన కస్టడీలో 386 మంది పాకిస్తానీ పౌర ఖైదీలు, 53 మంది పాకిస్తానీ మత్స్యకారులు ఉన్నారు. ఇక పాకిస్తాన్ ప్రభుత్వం అందించిన జాబితా ప్రకారం.. వారి జైళ్లలో 52 మంది భారతీయ పౌర ఖైదీలతో పాటు 198 మంది భారతీయ మత్స్యకారులు మగ్గుతున్నారు. అయితే, పాక్ జైళ్లలో ఉన్న భారతీయ ఖైదీలు, మత్స్యకారులందరినీ త్వరగా విడుదల చేసి, స్వదేశానికి రప్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని భారత్ కోరింది. అంతేకాకుండా, వారిని విడుదల చేసే ప్రక్రియ పూర్తయ్యే లోపు జైళ్లలో ఉన్న భారతీయులందరి భద్రత, క్షేమ సమాచారాలు, సంక్షేమాన్ని కచ్చితంగా పర్యవేక్షించాలని పాకిస్తాన్ ప్రభుత్వానికి భారత విదేశాంగ శాఖ స్పష్టం చేసింది.

## భూకబ్జాదారులకు అండగా స్థానిక నాయకులు....

### స్థానిక ఎమ్మెల్యే, కార్పొరేటర్ తీరుపై ఆగ్రహం....

### బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగుల తిరుపతి

హైదరాబాద్ పల్స్ న్యూస్, జులై 01,ఓల్డ్ బోయిన్పల్లి ప్రతినిధి : కూకట్పల్లి నియోజక వర్గ పరిధిలోని ఓల్డ్ బోయిన్పల్లి 264 డివిజన్లో ఉన్న హస్మత్ పేట ఛత్రిగడ్డ సర్వే నంబర్ 1లో జరుగుతున్న హైడ్రా కూల్చి వేతల వలన ఇక్కడి ప్రజలు దిన దిన గండం గా నిద్రలేని రాత్రులు గడుపుతున్నారని భాధితుల కష్టాన్ని, శ్రమను, రూపాయి రూపాయి కూడబెట్టుకున్న సొమ్మని కాజేసిన దొంగలును స్థానిక ఎమ్మెల్యే మరియు మాజీ కార్పొరేటర్ మాత్రం వందల కోట్లు దోచుకున్నారు వాళ్ళు వాళ్ళ అనుచర ముఠా సభ్యులు మాత్రం దర్జాగా తిరుగుతున్నారని స్థానిక ఎమ్మెల్యే మాత్రం హస్మత్ పేట్ డివిజన్ కి వచ్చి కూడా కనీసం భాధితులను పరామర్శించకుండా



వెళ్లడం ఒక వర్గానికి కొమ్ము కాస్తూ వేయి గజాలలో ఫంక్షన్ హాల్ కట్టిస్తా అని భాధితుల స్థలాన్ని కేక్ లు కట్ చేసినట్టుగా చేసి వందల కోట్ల ఆస్తులు సంపాదించరని భాధితులను వంచించిన ఈ దొంగలను, కబ్జాకోరులను పట్టుకుని ప్రజా కోర్టులో నిలదీయాలి నిజంగా హైడ్రాకు గానీ ఈ ప్రభుత్వానికి గానీ చిత్తశుద్ధి ఉంటే ఈ కబ్జా కోరులను వీరి బ్రోకర్ లను అరెస్ట్ చేసి జైలుకు పంపాలి అతి సామాన్యులైనా వీళ్ళ చేతిలో మోసపోయిన వాళ్లకు న్యాయం చేయాలి ఛత్రి గడ్డలో ఉన్న ముప్పది ఎకరాల భూమి మరియు బస్టాప్ లో ఉన్న పురావస్తు శాఖ స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలి పేదలు కట్టుకున్న ఇళ్లను మాత్రం కాపాడాలి వందల కోట్లు కొల్లగొట్టిన ఈ ఎమ్మెల్యే మరియు మాజీ కార్పొరేటర్ అయిన భూబకాసురులను మాత్రం తప్పకుండా శిక్షించాలని వ్యవస్థలను నిర్వీర్యం చేసి ఒక అక్రమ సామ్రాజ్యాన్ని నడుపుతూ అమాయక ప్రజలను రెక్కాడితే డొక్కాడని పేదలకు అన్యాయం చేసిన వీరిని శిక్షిస్తే ఈ నియోజక వర్గానికి మా ఓల్డ్ బోయినిపల్లి డివిజన్ కి ఈ దుర్మార్గుల నుండి విముక్తి కలుగుతుంది రాజకీయాలకు అతీతంగా ఏ పార్టీ నాయకుడు ఇందులో ఉన్నా కూడా శిక్షార్హుడు కావాలి వీళ్ళ అక్రమ ఆస్తులను జప్తు చేయాలి అమాయక ప్రజల ఉసురు తగులుతుంది వీళ్ళ భాగోతాలు అక్రమాలు అన్యాయాలకు చరమ గీతం పాడాలని, వ్యభిచారులు జ్యూదాగాళు ,, భూ కబ్జాదారుల బతుకులు ప్రజలు అర్థం చేసుకుంటున్నారని, ప్రజలే రాబోయే రోజుల్లో గుణ పాఠం చెప్పే రోజు వస్తుందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగుల తిరుపతి ఓ ప్రకటనలో తెలిపారు.

## భారత్ పై పాకిస్థాన్ “థర్డ్ ఫ్రంట్ వార్”.. ఆ దేశంతో చేతులు కలిపి..!

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 01 :**
పాకిస్థాన్, బంగ్లాదేశ్ దేశాల మధ్య రకాల రక్షణ సంబంధాలలో సరికొత్త పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ప్రాంతీయ ప్రయోజనాలే లక్ష్యంగా ఇరు దేశాల మధ్య ‘ఉమ్మడి సైనిక కమాండ్’ ఏర్పాటు చేయాలని పాకిస్థాన్ ప్రతిపాదించినట్లు రక్షణ రంగానికి సంబంధించిన నివేదికలు వెల్లడించాయి. బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలో జరిగిన ఒక ఉన్నత స్థాయి భేటీలో ఈ అంశం చర్చకు వచ్చినట్లు సమాచారం.బంగ్లాదేశ్ ప్రధాని రక్షణ సలహాదారు బ్రిగేడియర్ జనరల్ (రిటైర్డ్) డాక్టర్ ఎ.కె.ఎం. షంసుల్ ఇస్లాంతో పాకిస్థాన్ హైకమిషనర్ ఇమ్రాన్ హైదర్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం ఇటీవల జూన్ 28న రక్షణ విషయాలపై చర్చించింది. ఢాకా కంటోన్మెంట్‌లోని ఆర్మ్‌డ్ ఫోర్సెస్ డివిజన్ ప్రధాన కార్యాలయంలో ఈ భేటీ జరిగింది. పరస్పర సహకారం, వృత్తిపరమైన నైపుణ్యాల పెంపు వంటి రక్షణ అంశాలు ఈ అధికారిక ఎజెండాలో ఉన్నప్పటికీ, తెరవెనుక ఉమ్మడి సైనిక కమాండ్ ప్రతిపాదన గురించి లోతుగా చర్చించినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. 1971 విముక్తి పోరాటంలో పాకిస్థాన్ పై పోరాడి స్వతంత్ర దేశంగా అవతరించిన బంగ్లాదేశ్,



ఇప్పుడు తిరిగి అదే దేశంతో సైనిక పరంగా చేతులు కలపడం అంతర్జాతీయంగా పెను సంచలనంగా మారింది. ఈ నూతన పరిణామం పొరుగు దేశమైన భారత్‌కు తీవ్ర వ్యూహాత్మక ఆందోళనలను కలిగిస్తోంది. ముఖ్యంగా ఈశాన్య రాష్ట్రాలను అనుసంధానించే అత్యంత కీలకమైన సిలిగురి కారిడార్ (చికెన్స్ నెక్) ప్రాంతానికి బంగ్లాదేశ్ సమీపంలో ఉండటమే ఈ ఆందోళనకు ప్రధాన కారణం.దక్షిణాసియా పరిధిలో చైనా, పాకిస్థాన్, బంగ్లాదేశ్‌ల నుంచి మూడు వైపుల భద్రతా సవాళ్లు ఎదురయ్యే ప్రమాదం ఉందని దేశ రక్షణ రంగా నిపుణులు చాలా కాలంగా హెచ్చరిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో ఢాకా, ఇస్లామాబాద్ మధ్య పెరుగుతున్న రక్షణ సమీకరణాలు భారత సరిహద్దు భద్రతకు కొత్త సవాళ్లను విసరవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు.

**చైనా యుద్ధ విమానాల కొనుగోలుపై దృష్టి**
ఇదిలా ఉండగా, పాకిస్థాన్ నుంచి జెఎఫ్-17 మల్టీరోల్ యుద్ధ విమానాలను కొనుగోలు చేసేందుకు బంగ్లాదేశ్ గతంలో జరిపిన చర్చలు ప్రస్తుతం నిలిచిపోయాయి. దీనికి బదులుగా, చైనాకు చెందిన 24 జె-10సి రకం యుద్ధ విమానాలను కొనుగోలు చేసేందుకు బంగ్లాదేశ్ ప్రత్యామ్నాయ చర్చలు జరుపుతోంది. బీజింగ్ మరియు ఇస్లామాబాద్ ప్రభావంతో ఢాకా తీసుకుంటున్న ఈ సైనిక నిర్ణయాలు ఈ ప్రాంతంలో సరికొత్త వ్యూహాత్మక మార్పులకు వేదికవుతున్నాయి.ఉమ్మడి సైనిక కమాండ్ ఏర్పాటు ప్రతిపాదనపై ఇరు దేశాల ప్రభుత్వాలు ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. అయినప్పటికీ, ఒకవేళ ఈ సైనిక ఒప్పందం కుదిరితే దక్షిణాసియా భౌగోళిక రాజకీయాల్లో వ్యూహాత్మక మార్పులు రావడం ఖాయం. ఈ పరిణామాలు భారత్ పశ్చిమ, తూర్పు సరిహద్దు ప్రాంతాలలో ఎలాంటి భద్రతా సమీకరణాలకు దారితీస్తాయో నిరంతరం గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## ప్రతీ ఒక్కరి ఓటును కాపాడే బాధ్యత అధికారులపై ఉంటుంది : ఎమ్మెల్యే

### ఓటర్లకు ఎన్యుమరేషన్ పత్రాల పంపిణీ కార్యక్రమంలో పిలుపు.

### ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్స్ లో పాల్గొన్న ఎమ్మెల్యే, మాజీ కార్పొరేటర్

ఓల్డ్ బోయిన్పల్లి, జూలై 01,హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :
కూకట్పల్లి నియోజకవర్గంలో అర్హులైన ప్రతీ ఒక్కరి ఓటును కాపాడే బాధ్యత అధికారులపై ఉందని కూకట్పల్లి ఏమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్పష్టం చేశారు. ఎస్.ఐ.ఆర్. భాగంగా కూకట్పల్లి నియోజకవర్గంలో ఓటర్లకు ఎన్యుమరేషన్ పత్రాల పంపిణీ సందర్భంగా ఓల్డ్ బోయినపల్లి డివిజన్, హస్మత్ పేట డివిజన్ లలో బుధవారం పర్యటించారు. ఎన్యుమరేషన్ పత్రాల పంపిణీ విధానాన్ని మల్కాజ్గిరి మున్సిపల్ కమిషనర్ డిప్యూటీ కమిషనర్ తో కలిసి పరిశీలించారు. బి.ఎల్.వోలతో పాటు స్థానిక బి.ఎల్.ఏలు కూడా ఎస్.ఐ.ఆర్ ప్రక్రియలో భాగస్వాములు కావాలని అర్హులైన ఓటర్లకు మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. ఒక్క ఓటు కూడా తొలగించడానికి వీల్లేదని, ఏవైనా ఇబ్బందులు సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకువెళ్లడంతో పాటు తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుమ్మక్కై బి ఆర్ ఎస్ పార్టీ సానుభూతిపరులు, కార్యకర్తల ఓట్లతో పాటు కొన్ని వర్గాల ఓట్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని బి ఆర్ ఎస్ పార్టీ నాయకులకు, బి ఎల్ ఏ లకు తెలిపారు. నిత్యం డివిజన్ పరిధిలో పర్యటిస్తూ ఎన్యుమరేషన్ పత్రాలను ఓటర్లకు సరిగ్గా అందిస్తున్నారా లేదా అనే విషయాన్ని పర్యవేక్షించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్,మాజీ కౌన్సిలర్ మక్కల నర్సింగరావు, సీనియర్ నాయకులు ఎజాజ్, ఇర్ఫాన్, హరనాథ్ పోచయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.







## తింటే ప్రాణాలు పోవాల్సిందే! స్నాక్స్ ప్యాకెట్లో బల్లి..!

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 01, సెంట్రల్ డెస్క్ :**
ప్రజలారా... హోటళ్లు, స్వీట్ హౌస్‌లలో కలర్‌ఫుల్‌గా కనిపిస్తున్న తినుబండారాలను చూసి మోసపోకండి! పిల్లలు ఇష్టంగా తింటున్నారని మార్కెట్లో దొరికే స్నాక్స్‌ను నేరుగా వారి నోటికి అందించే ముందు ఒక్కసారి పరిశీలించండి. ఎందుకంటే, అక్కడ శుభ్రతకు పాతరేస్తున్నారు. కాసుల కక్కుర్తితో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. ఇటీవల రాజన్న సిరిసిల్ల జిల్లాను వణికించిన పానీపూరి ఘటన మరువకముందే... తాజాగా జిల్లా కేంద్రంలో వెలుగుచూసిన మరో దారుణం ఆహార భద్రతపై తీవ్ర ఆందోళన రేకెత్తిస్తోంది.

**తెరచి చూస్తే షాక్.. బంధువులాంటి బల్లి!**
సిరిసిల్ల పట్టణానికి చెందిన చందు అనే వినియోగదారుడు తన పిల్లల కోసం స్థానిక ‘బాలాజీ స్వీట్ హౌస్’ లో భూంది కార, రింగ్స్, గాటు వంటి స్నాక్స్ కొనుగోలు చేశాడు. ఎంతో ఇష్టంగా తింటారనే ఆశతో ఇంటికి తీసుకెళ్లి ఆ ప్యాకెట్లను తెరచి చూడగా ఒక్కసారిగా గుండె గుభేల్మంది. ఆ స్నాక్స్ మధ్యలో చనిపోయిన బల్లి కనిపించడంతో ఆ కుటుంబం తీవ్ర దిగ్భ్రాంతికి గురైంది. ఒకవేళ గమనించకుండా ఆ విషపూరిత ఆహారాన్ని పిల్లలు తిని ఉంటే పరిస్థితి ఏంటనే ఆలోచనే వారిని వణికించింది.

**”ఇంకో కిలో ఎక్కువ తీసుకోపో” అంటూ యజమాని నిర్లక్ష్యం!**



ఆహార పదార్థాల్లో బల్లి వచ్చిన విషయాన్ని పట్టుకుని బాధితుడు చందు సదరు స్వీట్ హౌస్ యజమాని వద్దకు వెళ్లాడు. తప్పు తెలుసుకుని క్షమాపణ చెప్పాల్సింది పోయి, ఆ యజమాని బాధ్యతారాహిత్యంగా, దురుసుగా ప్రవర్తించాడు. “అయితే ఏమైంది.. ఇంకో కిలో ఎక్కువ తీసుకోపో” అంటూ నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడం అక్కడున్న వారిని సైతం విస్మయానికి గురిచేసింది. వ్యాపార వాణిజ్యాల కోసం ప్రజల ఆరోగ్యాలను పణంగా పెట్టడమే కాకుండా, ప్రశ్నించిన వినియోగదారులపై ఇంత అహంకారాన్ని ప్రదర్శించడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**అసలు ఫుడ్ సేఫ్టీ అధికారులు ఉన్నారా.. లేరా?**
వరుసగా జరుగుతున్న ఇటువంటి ఘటనలతో సిరిసిల్ల ప్రజలు హోటళ్లు, స్వీట్ స్టాళ్లలో తినుబండారాలు కొనాలంటేనే హడలిపోతున్నారు. జిల్లాలో అసలు ఫుడ్ సేఫ్టీ అధికారులు ఉన్నారా లేరా? ఉంటే వారు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహిస్తున్నారా? అనే ప్రశ్నలు ఇప్పుడు బహిరంగంగా వినిపిస్తున్నాయి. కేవలం ఏదైనా ఘటన జరిగినప్పుడు మాత్రమే హడావుడి చేయడం కాకుండా, నిరంతరం నిఘా ఉంచాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**తక్షణ డిమాండ్..**
ఈ బాలాజీ స్వీట్ హౌస్ ఘటనపై సంబంధిత ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి పూర్తిస్థాయి విచారణ జరపాలి. నిబంధనలు ఉల్లంఘించి, ప్రజల ప్రాణాలతో ఆడుకుంటూ, దురుసుగా ప్రవర్తించిన సదరు స్వీట్ హౌస్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలి. అప్పుడే మిగతా వ్యాపారుల్లో భయం ఉంటుంది.

**వినియోగదారులకు అలర్ట్..**
బయట కొనే ఏ ఆహార పదార్థమైనా, ప్యాకెట్లనైనా పిల్లలకు ఇచ్చే ముందు పూర్తిగా తనిఖీ చేసుకోండి. ఏమాత్రం తేడా ఉన్నా ప్రశ్నించండి, అధికారుల దృష్టికి తీసుకెళ్లండి. ఆరోగ్యం విషయంలో అప్రమత్తంగా ఉండటమే మనకు శ్రీరామరక్ష!

## మార్కండేయ కాలనీలో నీటి సమస్యను పరిష్కరించిన చైర్ పర్సన్ బీజన బాలమణి

### ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో అభివృద్ధి పనులు....

### ఆలేరు మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి బీజన బాలమణి భాస్కర్

హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 01, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు పట్టణంలో మార్కండేయ కాలనీ ప్రజలు చాలా రోజుల నుంచి నీటి సరఫరా సరిగ్గా లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఆలేరు మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి బీజన బాలమణి భాస్కర్ దృష్టి తీసుకువెళ్లగా, వారు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో బుధవారం రోజు స్థానిక కాలనీవాసుల బోరు లీజుకు తీసుకొని నూతన మోటర్ బిగించి కాలనీవాసుల నీటి సమస్యలు తీర్చడానికి కృషి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్లు పస్తం ఆంజనేయులు, పాశికంటి సంపత్, జూకంటి సంపత్,ఆలేరు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సాగర్ రెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చాలా రోజుల నుండి నీటి సరఫరా విషయంలో ఇబ్బందులు పడుతున్న కాలనీవాసులు సమస్యను తీర్చిన ఆలేరు మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి బీజన బాలమణి భాస్కర్ కి, పాలకవర్గానికి, కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.



## డాక్టర్లను ఘనంగా సన్మానించిన
# మున్సిపల్ చైర్ పర్సన్ బిజాన బాలమణి భాస్కర్

**అంతర్జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా సన్మానం....**

**డాక్టర్లు దేవుడితో సమానం మున్సిపల్ చైర్మన్ బిజానబాలమణి భాస్కర్**

హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 01, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు డాక్టర్లను బుధవారం అంతర్జాతీయ వైద్యుల దినోత్సవం పురస్కరించుకొని ఆలేరు మున్సిపల్ చైర్మన్ బీజన బాలమణి భాస్కర్, పలువురు కౌన్సిలర్లు స్థానిక డాక్టర్లను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఆలేరు ఏరియా హాస్పిటల్ సూపరిడెంట్ స్వప్న రాథోడ్ తో పాటు డ్యూటీ డాక్టర్ మరియు ప్రైవేటు డాక్టర్లు కె.ప్రభాకర్, ప్రతాప్ రెడ్డిలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ బాలమణి భాస్కర్ మాట్లాడుతూ... వైద్యో నారాయణ హరి అంటే వైద్యుడు శ్రీమహావిష్ణువుతో సమానమని అన్నారు. ప్రాణం పోసే శక్తి ఆ భగవంతుడిది అయితే పోతున్న ప్రాణాన్ని నిలబెట్టి తిరిగి సరికొత్త జీవితాన్ని ఇచ్చే దేవుడు వైద్యుడని ఆమె అన్నారు. సాధారణ మనిషి తన కుటుంబం కోసం ఆలోచన చేస్తే వైద్యుడు మాత్రం ఆరోగ్యవంతమైన సమాజం కోసం ఆలోచన చేస్తాడని రాత్రనకా పగలనకా పండుగ ఆనక ప్రజల ఆరోగ్యమే తన శ్రేయస్సుగా పనిచేస్తున్న డాక్టర్లలందరికీ అంతర్జాతీయ వైద్యుల దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. కరోనా కాలంలో ప్రతి ఒక్కరు తలుపులు మూసుకొని ఇంట్లో కూర్చుంటే ఒక్క డాక్టర్ లు మాత్రమే తలుపులు తెరిచి ప్రజల ఆరోగ్యం కోసం ప్రాణాలకు తెగించి వైద్యం అందించేవారు గొప్ప వైద్యులని వారి సేవకు వెలకట్టలేమని ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మరియమ్మ మార్కు, యాట శివ, పస్తం ఆంజనేయులు, జూకంటి సంపత్, మల్లెల సరిత శ్రీకాంత్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సాగర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.







# వీబీజీ రామ్ జీ పథకం అమలును ఉపసంహరించుకోవాలి

**మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని యదావిధిగా కొనసాగించాలి....**

**జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేత.....**

**మామిడాల భిక్షపతి,రాష్ట్ర అధ్యక్షులు అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకెఎంఎస్)**

హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 01, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : వీబీజీ రామ్ జీ పథకాన్ని జూలై 1 నుండి అమలు చేసే నిర్ణయాన్ని బేశరత్ గా ఉపసంహరించుకోవాలని, యదావిధిగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ను కొనసాగించాలని లేనట్లయితే ఉపాధి హామీ పథకం మీద ఆధారపడి జీవిస్తున్న ఉపాధి హామీ కూలీలను, రైతాంగాన్ని, ప్రజలను తదితర వర్గాలను కూడగట్టి పెద్ద ఎత్తున పోరాడాల్సి ఉంటుందని అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకెఎంఎస్) రాష్ట్ర అధ్యక్షులు మామిడాల భిక్షపతి కేంద్ర బీజేపీ మోడీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. జూలై 1 నుండి వీబీజీ రామ్ జీ పథకాన్ని అమలు చేయడాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకెఎంఎస్) జాతీయ కార్యవర్గం ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం రోజు



జిల్లా జాయింట్ కలెక్టర్ కు ఏఐకెఎంఎస్ జిల్లా కార్యవర్గం వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా భిక్షపతి మాట్లాడుతూ... మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ను రద్దు చేయడంలో భాగంగానే బీజేపీ కుట్ర పూరితంగా వీబీజీ రామ్ జీ కొత్త పథకాన్ని తెచ్చిందని స్పష్టం చేశారు. ఉపాధి హామీ పథకం నుండి కూలీలను తప్పించే ప్రయత్నం చేస్తున్న బీజేపీ మోడీ ప్రభుత్వం అనేక సాంకేతిక కారణాలు ముందుకు తెస్తుందని అన్నారు. సంవత్సరానికి వంద నుండి125 రోజులకు పెంచుతున్నామని గొప్పగా చెపుతున్న బీజేపీ సంవత్సరంలో 60 రోజులు వ్యవసాయ పనుల సందర్భంగా ఉపాధి పనిని బంద్ పెట్టడం జరుగుతుందని, ఇక పెంచిందేముందని ప్రశ్నించారు.ఏఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి కల్లెపు అడివయ్య, బేజాడి కుమార్ మాట్లాడుతూ...రైతు ప్రయోజనాలు ముఖ్యమని చెప్పుకుంటున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ప్రస్తుత ఖరీఫ్ సీజన్ లో విత్తనాలు, ఎరువులు పురుగు మందులు సరఫరా చేయడంలో విఫలం అవుతున్నాయని, మరీ ముఖ్యంగా యూరియా కొనుగోలుకు సంబంధించి యాఫ్ ను తేవడం వలన రైతులు అయోమయానికి గురవుతున్నారని యూరియాను కొనలేక పోతున్నారని, వెంటనే యూరియా యాఫ్ ను తీసేయాలని డిమాండ్ చేశారు. ఏఐకెఎంఎస్ జిల్లా గౌరవాధ్యక్షులు, జిల్లా ఉపాధ్యక్షులు మామిడాల సోమయ్య, చిర బోయిన రాజయ్య మాట్లాడుతూ... ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన రెండు లక్షల రుణమాఫీ సగానికి పైగా రైతులకు వర్తించేనే లేదని అన్నారు. రైతు భరోసా ఇగవేస్తాం అగో వేస్తాం అని ఊరించడమే తప్ప అమలు చేసింది ఏమి లేదని అన్నారు. పెండింగ్ లో ఉన్న పాల రైతుల బిల్లులను పూర్తిగా విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐకెఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఇక్కిరి సహదేవ్, ఐ.ఎఫ్.టి.యు జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్, ఏఐకెఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మామిడాల బాల మల్లేష్, జిల్లా సహాయ కార్యదర్శి తమ్మడి అంజయ్య,జిల్లా నాయకులు తమ్మడి రమేష్, వంగాల మధు సూదన్ రెడ్డి, కడకంచి బీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి ట్రస్ట్ బోర్డులో స్థానికులను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం...

**స్వార్థ రాజకీయాల కోసం దేవస్థానం ట్రస్ట్ బోర్డును వినియోగించుకోవడం సిగ్గుచేటు....**

**రాజపేట బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్**

హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 01, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు నియామకాల్లో స్థానిక ప్రజాప్రతినిధులకు, స్థానికులకు ప్రాధాన్యం కల్పించకపోవడాన్ని రాజపేట బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం రాజపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.... యాదాద్రి ప్రాంతానికి మంత్రులు, పలువురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పటికీ, యాదాద్రి వంటి పవిత్ర దేవస్థానం ట్రస్ట్ బోర్డులో యాదాద్రి జిల్లా నుంచి ఒక్క స్థానిక ప్రతినిధికి కూడా అవకాశం కల్పించలేకపోవడం కాంగ్రెస్ నాయకత్వ వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. కేసిఆర్ నాయకత్వంలో దేవస్థానం అభివృద్ధి కోసం అనేకమంది రైతులు వారి జీవనాధారామైనటువంటి పొలాలను స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ విలువైన భూములను ఇచ్చారు. యాదాద్రి అభివృద్ధి కోసం భూములను, ఇళ్లను ఇచ్చిన స్థానిక ప్రజలు ఎన్నో త్యాగాలు చేశారని గుర్తు చేశారు. ఆలయ సంప్రదాయాలు, స్థానిక పరిస్థితులు, అభివృద్ధి అవసరాలపై అవగాహన ఉన్న వారికే ట్రస్ట్ బోర్డులో ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉండగా, స్థానికులను పూర్తిగా విస్మరించడం బాధాకరమన్నారు. స్థానికులకు అవకాశం ఇవ్వకుండా కొందరు బడా పెట్టుబడిదారులు, అధికార పార్టీకి అనుకూలంగా ఉన్న వ్యక్తులను ట్రస్ట్ బోర్డులో నియమించడం వెనుక రాజకీయ, స్వార్థ ప్రయోజనాలే ఉన్నాయని ఆరోపించారు. ప్రపంచంలోనే ప్రముఖ దేవాలయాల్లో ఒకటిగా యాదాద్రిని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో, రాజకీయాలకు అతీతంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేశారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వార్థ రాజకీయాల కోసం దేవస్థాన ట్రస్ట్ బోర్డును వినియోగించుకోవడం అత్యంత విచారకరం, సిగ్గుచేటు అని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్పొరేట్ శక్తులు, బడా వ్యాపారవేత్తల ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తూ, ప్రజల ఆకాంక్షలను విస్మరిస్తున్నారని



విమర్శించారు. యాదాద్రి ట్రస్ట్ బోర్డులో వెంటనే స్థానిక ప్రజాప్రతినిధులు, స్థానికులకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని రాజపేట మండల పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేష్ డిమాండ్ చేశారు. లేకపోతే స్థానిక ప్రజలను కలుపుకొని ప్రజాస్వామ్యబద్ధంగా పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు.

## పిఎసిఎస్ చైర్మన్ ఇమ్మిడి రామిరెడ్డికి
# మల్లాపురం రైతు సంఘం సన్మానం....

హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 01, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట ప్రాథమిక వ్యవసాయ సహకార బ్యాంక్ కేంద్రంలో పశువులదాన కొనుగోలు కేంద్రంను ప్రారంభించిన పిఎసిఎస్ చైర్మన్ ఇమ్మిడి రామిరెడ్డి, ఈ సందర్భంగా మరోసారి యాదగిరిగుట్ట పిఎసిఎస్ చైర్మన్ బాధ్యతలు చేపట్టిన ఇమ్మిడి రామిరెడ్డికి మల్లాపురం రైతు సంఘం సన్మానం చేయడం జరిగింది. రైతుల పక్షాన యూరియా యాప్ వల్ల రైతులు పడుతున్న కష్టాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఈ యాప్ పద్ధతిని తీసివేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కర్రె చంద్రశేఖర్, రైతు సంఘం నాయకులు కర్రె శ్రీహరి, ముదిరాజ్ సంఘం నాయకులు చెక్క నర్సింహాలు ముదిరాజ్, కురుమ యూత్ అధ్యక్షులు మోటే శేఖర్ కురుమ, గౌడ



సంఘం నాయకులు శిఖ శ్రీకాంత్ గౌడ్, కంకల మధు, ఎర్ర అమరేందర్, కల్లెం సంజీవులు, చౌట అనిల్, తదితరులు పాల్గొన్నారు

# కుర్రారం నుండి ఆలేరుకు బస్సు సౌకర్యం కల్పించాలని డిఎం కు వినతి....

**రాజపేటకు వచ్చే బస్సులు కుర్రారం వరకు పంపించాలి...**

**వినతి పత్రం అందజేసి కోరిన కుర్రారం సర్పంచ్ బొడ్డు భాస్కర్, గ్రామస్థులు**



హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 01, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : యాదగిరిగుట్ట డిపో నుండి ఆలేరుకు వెళ్లే బస్సు గత కొద్ది రోజుల నుండి రాకపోవడంతో ప్రయాణికులకు పాఠశాల విద్యార్థులకు ఇబ్బందిగా ఉండడంతో వెంటనే బస్సు సౌకర్యం కల్పించాలని మరియు సికింద్రాబాద్ నుండి బొందుగుల వరకు వచ్చే నైటాలు బస్సు కుర్రారం మీదిగా సౌకర్యం కల్పించాలని మరియు యాదగిరిగుట్ట డిపో నుండి రాజపేట వరకు వస్తున్న బస్సులు అన్నిటిని కుర్రారం వరకు పంపించాలని యాదగిరిగుట్ట డిపో మేనేజర్ కు బుధవారం రోజు వినతిపత్రం అందజేసిన వారు, సర్పంచ్ బొడ్డు భాస్కర్, ఉప సర్పంచ్ రావి కొండల్ రెడ్డి, బసవరాజ్ గౌడ్, పాండవుల నరేందర్, పాండవుల లింగయ్య, కోటగిరి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# కోతుల బెడద నివారణ కోసం చర్యలు చేపట్టిన చైర్ పర్సన్ బీజన బాలమణి



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 01, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో చాలా రోజుల నుంచి ప్రజలు, ప్రయాణికులు, వ్యాపారస్తులు కోతుల బెడదతో ఇబ్బంది పడుతున్న విషయాన్ని దృష్టిలో ఉంచుకొని గత నాలుగు రోజుల నుండి కోతులు పట్టే వారితో కోతులను పట్టి, వాటిని అటవీ ప్రదేశంలో విడిచి పెట్టే కార్యక్రమాన్ని చేపట్టి ప్రజలు ఇబ్బందులు తొలగించడానికి మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి బీజన బాలమణి భాస్కర్ ఎన్నికలలో ఇచ్చిన హామీని నెరవేర్చడానికి కృషి చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మరియమ్మ మార్కు యాట శివ, పస్తం ఆంజనేయులు, జూకంటి సంపత్, మల్లెల సరిత శ్రీకాంత్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సాగర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి ట్రస్టు బోర్డులో స్థానికులకు అవకాశం లేకపోవడం సిగ్గు చేటు...

**బడా వ్యాపార వేత్తలకు, సీఎం రేవంత్‌రెడ్డి కి అనుకూలంగా ఉన్న వ్యక్తులకు ట్రస్టు బోర్డులో అవకాశం....**

**ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎమ్మెల్యేలకు, ఎంపీలకు సైతం చోటు లేకపోవడం బాధకరం**

**బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కర్రె వెంకటయ్య**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 01, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** కాంగ్రెస్ ప్రభుత్వం వేసిన యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం ట్రస్టు బోర్డులో స్థానికులకు అవకాశం లేకపోవడం సిగ్గు చేటని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కర్రె వెంకటయ్య అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా, యాదగిరిగుట్ట పట్టణంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.... బడా వ్యాపార వేత్తలకు, సీఎం రేవంత్‌రెడ్డి కి అనుకూలంగా ఉన్న వ్యక్తులకు ట్రస్టు బోర్డులో పేర్లు ప్రకటించారని విమర్శించారు. రాష్ట్రంలో అతి పెద్ద దేవాలయమైన యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధికి స్థానికులు ఎంతో మంది భూములు ఇచ్చారని, అంతే కాకుండా గత కొంత కాలంగా ట్రస్టు బోర్డులో చోటు వస్తుందని ఎంతో మంది స్థానికులు ఆశ పడ్డారన్నారు. కానీ స్థానికులకు చోటు కల్పించకుండా సీఎం రేవంత్‌రెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని తాము వ్యతిరేకిస్తున్నామన్నారు. స్థానికులతో పాటు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఏ ఒక్క ఎమ్మెల్యేలకు, ఎంపీలకు సైతం చోటు లేకపోవడం బాధకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి అనుకూలంగా, డబ్బులు అధికంగా ఉన్న వ్యక్తులకు మాత్రమే ట్రస్టులో చోటు కల్పించారని, దేవస్థానం అభివృద్ధిపై ఎలాంటి అవగాహన లేని వ్యక్తులను నియమించడం ఎంత వరకు సమంజసమో చెప్పాలని డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో తోటకూరి బీరయ్య, ఒగ్గు బిక్షపతి, సిరికొండ సత్యనారాయణ, ఐలయ్య తదితరులున్నారు.

Edited, Published and Owned by Konadoddi Naveen Kumar and Printed at Srinith Publications Falcon Printing Press #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. And Published from #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. Editor's Konadoddi Naveen Kumar, Dr.Tadhkal Rahul Kumar Reg. No.TEL-TEL/2023/12249. Email.HyderabadPulse23@gmail.com, Web:www.HyderabadPulse.com, Cell: +91-94406 53413, +91-9989834020.